VISALAANDHRA VIJAYAWADA Phone No. 576

విశాలాంధ్ర

7 సంపుటి • విజయవాడ శుక్రవారం మార్గశిరం 28-1880 [డిసెంబరు 19-1958] • సంచిక 268

* 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

పార్లమెంటు ముందు సంయుక్త మహారాష్ట్రసమితి వాలంటీర్ల ప్రదర్శనలు

బొంబాయి మేయర్ శ్రీ మిరాజుకర్ నాయకత్వాన

బొంబాయి, డిసెంబరు 18

బొంబాయి కమ్యూనిస్టు మేయర్ శ్రీ యస్ యస్ మిరాజ్‌కర్ నాయకత్వాన మహారాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన దాదాపు 1500 మంది వాలంటీర్లు పార్లమెంటు భవనంముందు ప్రదర్శనలు జరిపారు. బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగా విభజించాలని వారు నినాదాలిచ్చారు.

లోక్ సభలో మొత్తం ప్రతిపక్షాల సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబరు 18

బొంబాయి రాష్ట్రాన్ని రెండు భాషా రాష్ట్రాలుగా విభజించాలన్న సమస్యను చర్చించాలని కోరుతూ ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలకు అనుమతిని నిరాకరించినందున లోక్‌సభలో నేడు కమ్యూనిస్టు, సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, గణతంత్ర, రిపబ్లికన్, పెజెంట్సు అండ్ వర్కర్స్‌పార్టీ, హిందూమహాసభ - అన్ని ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు వాకౌట్ చేశారు. రాజ్యసభలోకూడా ఈ సమస్యను గురించి చర్చించాలని శ్రీ భూపేష్‌గుప్త కోరారు.

వేతనాల కమిటీ సిఫార్సులన్నిటికీ ఆంధ్ర ప్రభుత్వాంగీకారం

ప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

జీతాల పెంపుదలకు రు. 4 కోట్లు 12 లక్షలు; ఇతర సౌకర్యాలకు రు. $2\frac{1}{2}$ కోట్లు ఖర్చవుతుందని వెల్లడి

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, డిసెంబరు 17

వేతనాల కమిటీ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా అంగీకరించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు నేడు ఆంధ్రశాసనసభలో తెలియజేశారు.

ఈ సిఫారసులను అంగీకరించడం వలన ప్రభుత్వానికి రు. 4 కోట్ల 12 లక్షలు అదనంగా వ్యయం అవుతుందనీ ఇదిగాక ఎస్ జి వోలకు, గ్రామోద్యోగులకు, ఉపాధ్యాయులకు 1957 ఏప్రిల్ మొదటి తేదీనుండి వివిధ సౌకర్యాలు కల్పించడానికి మరో రు. 2 కోట్ల 50 లక్షలు అవుతుందనీ ముఖ్యులు త్రి తెలియజేశారు.

గత మే నెలలో ప్రభుత్వం నియమించిన ఈ కమిటీలో శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్యగారుకూడా ఉన్నారు. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగా ఉన్నారు.

రు. 250/- లేదా అంతకు లోపు జీతాలుగల ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు జీతాల పరిశీలనకు ఈ కమిటీని నియమించారు. ప్రభుత్వ పరిధులలోని పనివారికి కనీస వేతనం.

ఈ సిఫారసులను అమలు జరపడానికి రమ్యే వ్యయంలో రు. 50 వేలు మాత్రమే కేంద్రం యిస్తుందనీ మిగిలినది భర్తీ చేయడానికి అదనపు పన్నులు విధించవలసి ఉందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఉపాధ్యాయులకు ముఖ్యంగా ఎయిడెడ్ స్కూళ్ళలోను, స్థానిక సంస్థల్లోను పనిచేస్తున్న వారాపు 70 వేలమందికి గణనీయమైనసహాయం సిఫారసులతో లభిస్తుందన్నారు.

హెడ్మాస్టర్ గ్రేడ్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కాక ప్రైవేటు స్కూళ్ళలో ఉన్నా, లేక ప్రభుత్వ స్కూళ్లలో ఉన్నా, ఒకే రకమైన జీతాల స్కేళ్ళు అనగా రు 80 నుండి రు 60 రు కనీ నుండి రు 120 కల్పిస్తాయన్నారు.

ఆమోదించటమే కాని మంజూరు చేయలేదు

తుంగభద్ర ఎగువకాలువపై ప్రణాళికా సంఘం వైఖరి: ముఖ్యమంత్రి వివరణ

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 17

తుంగభద్ర ఎగువకాలువ పథకాన్ని ప్రణాళికాసంఘం పూర్తిగా మంజూరుచేసిందని చెప్పలేమనీ, అయితే ఆ పథకానికి ప్రణాళికాసంఘం తన అంగీకారాన్ని మాత్రం తెల్పిందని రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు వివరించారు.

పర్మిషెంటరీ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తుంగభద్ర ఎగువకాలువను గురించి ప్రస్తావించిన సందర్భంలో ముఖ్యమంత్రి మధ్యలో జోక్యం కల్పించుకొని పైవిధంగా వివరించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

కాగా క్షుణ్ణంగా ప్రాజెక్టును పూర్తిగా ప్రణాళికాసంఘం గుర్తించిందనీ, అయితే తుంగభద్ర ఎగువ కాలువను రెండుదశలలో పూర్తి చేయవచ్చునని మాత్రమే ప్రణాళికా సంఘం చెప్పింది. ఈ రెండిటికీ కలిపేదాన్నిది కాని, తొలిదశ నిర్మాణం రెండు దశలలో పరిపూర్తి చేయగల మన్న విశ్వాసాన్ని ముఖ్యమంత్రి వెలిబుచ్చారు. (ని)

ప్రారంభోత్సవాలకు ప్రత్యేక మంత్రి!

హైదరాబాద్, డిసెంబరు 17

ప్రారంభోత్సవాల ప్రతుపు జరిపించటానికి ప్రత్యేక మంత్రిని నియమిస్తే బాగుంటుందని శాసనసభలో శ్రీయుతి ఆచట్ల కమలాదేవిగారు సూచించారు. ఇలాచేస్తే మిగతా మంత్రులకు కొంత తీరికన్నా దొరుకుతుందేమోనని ఆమె ఛలోక్తిగా అన్నారు. (ని)

ఎగువ సీలేరు పథకం

త్వరలోనే ప్రణాళికా సంఘ ఆమోదించ గలదట

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఎగువసీలేరు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ప్రతుపు కథను గురించి ఆంధ్ర ప్రభుత్వం పంపిన పథకాన్ని పరిశీలించామనీ పొంతేతింగా అది ఆమోదకరంగానే వున్నదనీ నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పీరమహమదు ప్రసాదరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ సుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు.

ఈ పథకానికి ప్రణాళికా సంఘం ఆమోదం కూడా త్వరలోనే రాగలదని కూడా ఆయన చెప్పారు.

ఈ పథకాన్ని గురించి శ్రీ హాథీ యింకా యిలా క్రింది వివరాలను తెలిపారు.

సీలేరు తొలిదశ పథకంక్రిందనూచ్ ఖండ్ ఎలక్ట్రిక్ స్కీముంది. దీనిని 1400 లక్షకోటి ఘనపుటడుగుల నీటిని రోజుకు లభి 400 లక్షకోటి ఘనపుటడుగుల నీటితో పోల్చి ఒక్కొక్కటి 60,000 కిలోవాట్లుగల 3 వున్న రెండు యూనిట్లద్వారా 120 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలరు.

సివిల్ కన్స్ట్రక్షన్‌క్రింద సీలేరు నదికి గుంటూరు దగ్గర 35 అడుగులఎత్తున డైవర్షన్ వైరును మాచ్‌ఖండ్ ప్రవాహానికి దిగువన 50 మైళ్ళతో 208 అడుగుల ఎత్తుగేట్లను ఏర్పాటు చేయవలసి వుంటుంది. మాచ్‌ఖండ్ ప్రవాహాన్ని అడువులో వుంచి, దానిలోయలో ఇంకా లభించగల నీటిని కూడా కలిపి ఈ వైర్‌లోకి చేరుస్తారు. అక్కడనుండి 18 అడుగులకైవారంలో 625 అడుగుల పొడవుగల కూడుల ద్వారా జలప్రవాహాన్ని పవర్ స్టేషనుకు చేరుస్తారు. దీనితో రెండు యూనిట్లు జనరేటర్లను పని చేయిస్తారు. ఈ పథకానికి మొత్తం 927 లక్షల 58 వేలు ఖర్చుకాగలదు. అందులో ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ ఖర్చులు 819 లక్షల 58 వేలు కూడా చేరివున్నాయి.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం

ఖమ్మంలో 28, 29 తేదీల్లో

హైదరాబాద్, డిసెంబరు 17

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు గారిలా వ్రాస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ ఖమ్మం పట్టణంలో డిసెంబరు 30 వ తేదీనుండి జనవరి 4 వ తేదీ వరకూ జరుగుతుంది. ఆ సందర్భంలో మహాసభకుముందు ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం డిసెంబరు 28, 29 తేదీల్లో ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యాలయంలో జరుగుతుంది. 28 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభమౌతుంది.

ప్రతి జిల్లాకమిటీ ఇప్పటికే తమ ప్రదేశ్ కమిటీకి ఎంత సభ్యత్వయనం చెల్లించారో లెక్కలేసుకుని మిగిలిన సభ్యత్వానికి ప్రదేశ్‌కమిటీకి ఇవ్వవలసిన రు 10 కోటాను ప్రదేశ్ మహాసభలోపలు విజయవాడ కార్యాలయానికి పంపించాలి. ప్రదేశ్‌కమిటీకివచ్చిన సభ్యత్వ రసుం నిమ్నత్తి ప్రకారమే జిల్లాల వారిగా ప్రతినిధులను గుర్తించబడతారు. ప్రతి రెండు వందలమందికి ఒక ప్రతినిధిచొప్పున ఎన్నుకోవాలని ఇదివరకే తెలియజేశాము.

పశ్చిమజర్మనీ కోసమని పశ్చిమ బెర్లిన్ "రక్షణ" కోసం పొర్లాన పడ్డని ఒక టోరీ పత్రిక బ్రిటిష్ ప్రభుత్వానికి సలహాయిచ్చింది.

కర్నూలుఆస్పత్రిలో జరిగిన దారుణ ఉదంతం

హైదరాబాద్, డిసెంబరు 17

కర్నూలు ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన పసిగుడ్డును ఒక కుక్క ఎత్తుకొనిపోయిన దారుణోదంతం గురించి నేడు శాసనమండలిలో చర్చ జరిగింది. శ్రీ డి వి సుబ్బారావుగారి ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానం చెబుతూ కర్నూలు ఆస్పత్రిలో పిడ్డను కుక్క ఎత్తుకొనిపోయిన మాట వాస్తవమేనని, ఇందుపై ప్రభుత్వ శాఖద్వారా విచారణ జరుగుతోందనీ, ఇందుకు బాధ్యులైనవారిని కఠినంగా శిక్షిస్తామనీ అన్నారు. పిడ్డ తల్లిదండ్రులు జిల్లామున్సిఫ్ కోర్టులో నష్టపరిహారానికి ఫిర్యాదుచేశారు. గనుక ఆ విషయమై ఇంకా సమాచారం చెప్పటం కోర్టు ధిక్కరణ అవుతుంది. గనుక వివరించలేనన్నారు. (ని)

ప్రభుత్వ ధాన్యసేకరణ విధానం

అధికారవర్గాలద్వారా తెలుస్తున్న కొన్ని విశేషాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

దేశంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే ప్రభుత్వ ధాన్యసేకరణ పరిమితం కాగలదని అధికారవర్గాల ద్వారా తెలియవస్తోంది.

అయితే ప్రభుత్వసభకానికి సంబంధించిన వివరాలు ఇంకా తయారుకాకపోయినప్పటికీ ఈ విషయంలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఎలా వున్నదో స్పష్టంగా తెలుస్తూనేవుంది. యుద్ధ కాలంలో అనుసరించబడిన ధాన్యసేకరణ విధానానికీ యిప్పుడు అనుసరించబోయే విధానానికి కొద్దిగా భేదం వుంటుంది. అప్పుడు భూస్వాములందరినుండి, వారి అవసరాలు మినహాయించి, తతిమ్మా ధాన్యమంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ వుండేది.

కాని యిప్పుడు ప్రతి ఒక్క భూస్వామినుండి ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించకపోవచ్చు. కేవలం కొద్దిమంది ఎక్కడా ప్రభుత్వ పెట్టాలకే ప్రతిపాదనకూడా నేడు లేదు. అయితే అవసరమైన ప్రభుత్వ అన్నింటిలోనూ కొద్దిపోలను మాత్రం సెలకొల్పుతారు.

దేశంలోని వివిధ విద్యార్థి సంస్థలను బలపరచడానికి యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ ప్రయత్నిస్తుందనీ, ఆ సంస్థల విద్యార్థులలో ప్రమాణాలను పెంచడానికి కొన్ని వినియోగపడతాయని డాక్టర్ చింతామణి దేశముఖ్ ఒక ప్రసంగంలో అన్నారు.

తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టు

మొత్తంగా ఆమోదించబడిందని లోక్‌సభలో కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 17

తుంగభద్ర ఎగువకాలువ ప్రాజెక్టు మొత్తం సాంకేతికంగా ఆమోదించబడిందనీ, ఇంక దానివివరాలు ఎలాంటి అపోహలు వుండవలసిన పనిలేదనీ నేడు లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ సైనుఖలాల్ హాథీ తెలియజేశారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కరిమెల నాగిరెడ్డి, కాంగ్రెసుసభ్యుడు శ్రీ రామిరెడ్డిగార్లు లేవదీసిన ఈ సమస్యపై నేడు లోక్‌సభలో అరగంట చర్చ జరిగింది.

ప్రాజెక్టు రెండుదశల్లో పూర్తి కాగలదని శ్రీ హాథీ చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తికాగలదో కాదు తెలియజేయగల స్థితిలో లేమన్నారు.

అంతకుముందు చర్చ సందర్భంలో శ్రీ నాగిరెడ్డి, రామిరెడ్డిగార్లు మాట్లాడుతూ కరువుకాటకాలతో నిత్యమూ బాధపడే రాయలసీమ ప్రాంతాన్ని సాగులోకి తీసుకునేందుకు ఈ ప్రాజెక్టు మొత్తాన్ని అమలుజరపవలసిన అవసరం కలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అయిదుగురుతోకూడిన సోవియట్ నిపుణులు ప్రస్తుతం అస్సాం, బెంగాల్‌లలో పర్యటించుకున్నారు.

బస్సు రేట్లు మార్చడానికి ఆలోచన

కర్నూలు, డిసెంబరు 17

తెలంగాణాలో బస్సు రేట్లు మైలుకు $1\frac{1}{2}$ పైసా చొప్పున తగ్గించి, ఆంధ్రలో బస్సులకు మైలుకు $1\frac{1}{2}$ పైసా చొప్పున పెంచే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 14 వ తేదీ ఒక బహిరంగ సభలో ప్రకటించారు. ప్రస్తుతం తెలంగాణాలో మైలుకు 10 పైసలు, ఆంధ్రలో 7 పైసలు ప్రకారం ప్రయాణీకుల నుండి వసూలు చేస్తున్నారు.

బొంబాయి నగరంలో కిరసనాయిల్ కొరత ఏర్పడినట్లు వార్త.

ఆహారసమస్య, ప్రణాళికల విషయమై అఖిలపక్ష కమిటీలు

ఏర్పరచాలని అన్నిరాష్ట్రాలకూ సూచనలు పంపినట్లు ప్రధాని నెహ్రూ వెల్లడి

అహ్మదాబాద్, డిసెంబరు 17

ఆహార సమస్య విషయంలోనూ, ప్రణాళికలను గురించీ అఖిలపక్ష కమిటీలను ఏర్పాటుచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలన్నిటికి సూచించానని ప్రధాని నెహ్రూ నే డిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు. ఈ రెండూ ప్రధానమైన జాతీయ సమస్యలు. వీటి విషయంలో అత్యంత విస్తృత ప్రాతిపదికపై సమాలోచనలకూ, సహకారానికీ ఈ అఖిలపక్ష కమిటీలు అవసరం అని ఆయన తెలిపారు. ఈ రెండు సమస్యలను ఏదో ఒక పార్టీకి సంబంధించినవిగా చూడకూడదన్నారు.

పార్లమెంటులో ఉన్న అన్ని పార్టీల తరపున కదియంది ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పరుస్తుందని నెహ్రూ అల్లడించారు. ఆయన ఇంకా ఈ దిగువ విషయాలు తెలిపారు.

కేంద్రంలోని ఈ కమిటీ తరచు సమావేశమవుతూ, ప్రణాళికలను గురించి చర్చలు జరుపుతుంది.

పార్టీసమస్యలు కావు

ప్రణాళికకూ, ఆహార సమస్యకూ ఏదో ఒక పార్టీకి సంబంధించిన సమస్యలుగా చూడకూడదు.

ఈ ప్రణాళికలద్వారా కేవలం మంచుకత తీసుకుపోవడంలో అత్యంత విస్తృత సహకారం అవసరం. పెద్ద ఎత్తున ప్రజల తోడ్పాటులేని పెద్ద ప్రణాళికలేవీ జయప్రదం కాజాలవు.

ప్రణాళిక విషయమై కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానం చాల ముఖ్యమయినది. రెండవ ప్రణాళికలో ఇంకా మిగిలిఉన్న కాలంలోనూ, మూడవప్రణాళికను రూపొందించడం విషయంలోనూ, మేము అనుసరించదలచుకున్న విధానాన్ని ఇది సూచిస్తూ ఉంది.

ఇది సూచనాయుతా తీర్మానం మాత్రమే. నాగపూర్ కాంగ్రెసు మహాసభ జరిగేలోగా దీనిని ధృవపరచవలసి ఉంది. ఈ తీర్మానంపై ఇతరుల అభిప్రాయాలూ, సూచనలూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో దీనిని ఇంకా ముసాయిదాగానే ఉంచాము.

ఈ ముసాయిదా పరిశీలనకు కూడా చాల ముఖ్యమయిన దీ ప్రణాళికలేవీ ఏదో ఒక పార్టీ స్వకీయం కాదు. వాటిని రూపొందించడం విషయంలోనే కాకుండా, వాటిని అమలుజరపడం విషయంలో కూడా అన్నివర్గాలనుండి అత్యధిక సహకారం అవసరం.

భూసంస్కరణలు

భూ కమతాల రిట్రెంచిమెంటు విషయం గురించి కూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఒక తీర్మానం చేసింది. ఈ మార్పులు సాధ్యమయినంత త్వరలో జరగాలి. వీటివిషయంలో ఆలస్యం జరగడం అంటే అనిశ్చిత పరిస్థితులు ఏర్పడడం అన్నమాటే.

ఈ సమస్యలను ఒక ఏడాది కాలంలో తేల్చివేయాలి. వాటి విషయమై జరిగే కాసులను కూడా సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలి.

కాంగ్రెసు అభివృద్ధిసమితి ఇటీవల మూడు ముఖ్యమయిన నిర్ణయాలు చేసింది. వీటిలో మొదటిది ఆహార ధాన్యాల లోటు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న

మిగతా 2 వ పేజీ

CROMPTONS
క్రాంప్టన్స్
మరొకసారి చక్కని నైపుణ్యతగల పనితనము చూపగల్గారు
నేడు విజయవాడలో ప్రారంభింపబడుచున్న ఆంధ్ర చలనచిత్ర ప్రదర్శన శాలలలో అణిముత్యమనదగిన
శ్రీనివాస మహల్‌లో
విద్యుద్దీపములు, పంకాలు
ఇతరవిద్యుత్ పరికరములు
* ప్లానింగు, డిజైన్
* సప్లయి, నిర్మాణం
నవీన దృక్పథముతో ఆకర్షణీయముగా అమర్చినవారు
ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్
19/66, బందరు రోడ్ - విజయవాడ—2
పో బా నెం 397 ఫోన్ 640

అరుదైన చిత్రం
అత్తా ఒకింటి కోడలే!
11 వ వారం
ఆంధ్రప్రదేశ్ అంతటా
ప్రదర్శింపబడుతోంది!

విశాలాంధ్ర
శుక్రవారం 19-12-58
శకమానమార్గశిరం 28 1880

ఆందోళనకర పరిస్థితి

తెలుగుదేశంలో ఏదో ఒక మూలను దిక్కరుచు, హత్యలకు - దారుణ హింసాకాండకూ సంబంధించిన వార్తలు వస్తున్నాయి

గత నెల 30 వ తేదీన అలు మధిర ప్రాంతంలో ఒక కమ్యూనిస్టుశాయకుడు హత్య చేయబడ్డాడు ఆ తాలూకాలోనే గత వారంలో ఒకతను తన తండ్రినీ పినతండ్రినీ హత్య చేశాడు

అదే వారంలో ఇనుగుటూరు తాలూకా కుంచనపల్లిలో అన్నదమ్ములిద్దరు పట్టపగలు హత్యచేయబడ్డారు

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడించిన సంఖ్యా వివరాలు కూడా శాంతిభద్రతల పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని విదితం చేస్తున్నాయి గత సంవత్సరం ప్రతి నాలుగు రోజులకూ 10 హత్యలు జరిగ్గా, ఈ సంవత్సరం యిప్పటివరకూ, ప్రతి నాలుగు రోజులకు 9 హత్యలు జరిగాయి

అన్నీ రాజకీయ హత్యలు కాకపోవచ్చు గాని, కొన్ని స్పష్టమైన రాజకీయ హత్యలు న్నాయి మరికొన్ని పెత్తందార్లూ భూస్వాములూ తమ దోపిడీకి, దౌర్జన్యాలకు అడ్డం వచ్చిన వారిని హత్య చేసిన సంఘటనలు వున్నాయి ఉదాహరణకు కుంచనపల్లి జంట హత్యలు తీసుకోవచ్చు ఆ గ్రామమున్నిబు దాప్పాలకు పట్టపగ్గా ఈ లేకుండా వున్నాయనీ కేసులో దేనను వ్యతిరేకంగా సాక్ష్యమివ్వటానికి సాహసించిన ఒక కమ్యూనిస్టుకు, అతని సోదరుణ్ణి దగ్గిరుండి హత్య చేయించాడనీ వార్త

ఇందుకుతోడు అనేక గ్రామాల్లో భూస్వాములు పెత్తందార్లు కొనుసాగిస్తున్న అత్యాచారాలు మధ్యయుగాలను మరపిస్తున్నాయి కదిరి తాలూకాలో భూస్వాములూ కొంపలకు నిప్పంటించడం, వ్యక్తిగత గూండా సైన్యాలతో తమకిష్టం లేని వారిని నిర్బంధించి హింసించడం విచ్చలవిడిగా కొనసాగుతోంది ఒకవర్తకుని కళ్ళు పొడిచివేయడం అందుకు వరాశ్మ మధిరలో కాడిలుస్వేచ్ఛా విహారం చేస్తున్నారు మానుకోట తాలూకా పెన్నారం గ్రామంలో పేదల కళ్ళుపీకేసి, వాళ్ల చేలు మేసి, పైగా నిర్బంధించి కొట్టడంవంటి ఘటనలు జరుగుతున్నాయి అదే తాలూకా ముంగిసడుగు గ్రామ అంబాడి తండాపై ఒకముఠా దాడిచేసి గుడిసెలు కూల్చి ఒకణ్ణి హత్య చేసింది ఆ ముఠాను కాంగ్రెస నాయకులు మద్దతిచ్చి కేసు మాఫీ చేయించడానికి ప్రయత్నిస్తున్నట్లూ వింటున్నాం మెదక్ జిల్లాసిద్దిపేట తాలూకా మాచారంలోమ దలి కాంగ్రెసు నాయకుడికి, పోలీసు ఉద్యోగికి లంచాలిచ్చాం కనుక భయంలేదని చెప్పుకుంటూ వాళ్లు చేలల్లో పంటలు దొంగిలిస్తున్నారని వింటున్నాం పోశారెడ్డి పేట లోనూ అటువంటి అఘాయిత్యాలే జరుగుతున్నాయి రాజధాని నగర పరిసరాల్లోనున్న మీర్‌పేటలో నిత్యం ఎవరో ఒకర్ని పిలిచి భూస్వాములు కొడుతూవుంటే భరించలేక 60 మంది వ్యవసాయ కార్మికులు యీ మధ్యనే గ్రామం విడిచి వెళ్ళారు సర్వాపురం తాలూకా మొగల్తూరులో వ్యవసాయ కార్మికులపై బ్లాడెవలప్‌మెంటు సంఘసభ్యులే యిటువంటి దారుణాలకు ఒడిగట్టినట్లు వార్తవచ్చింది పోగా అనేకగ్రామాల్లో దౌర్జన్యంతో పెట్టిదాకీలు వేయించుకోవడం జరుగుతోంది తెలంగాణా గ్రామాల్లో కొన్నింట యీనాటికీ రోజుకు ఐదుగురు పేదల చొప్పున పటేల్ పట్వారీల కొలువులో వూడిగంచేసే "గ్రామ నాంచ" పద్ధతి కొనసాగుతూనేవున్నదని ఒక శాసన సభ్యుడు మంత్రులకు నివేదించాడు

ఫ్యూడల్ దౌష్ట్యం, దోపిడీ దౌర్జన్యాలు అంతం కావాలని కమూనిస్టు తహతహలాడుతోంది కొని ఆఫ్యూడల్ పద్ధతులకు, అత్యాచారాలకు ఆలవాలంగా వున్న భూస్వామ్య విధానాన్ని ప్రభుత్వం రద్దుచేయడానికి తగు చర్యలు తీసుకోకపోవడంచేత అవి కొనసాగుతూనే వున్నాయి కాగా పాలకవర్గ పార్టీ ప్రభుత్వయంత్రాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా యీ అఘాయిత్యాలకు, హత్యలకు మరింత ప్రోద్బలం కలుగుతోంది.

భూస్వాముల దౌర్జన్యాలు పోలీసు ఉద్యోగులు అండగా వున్నచోట కేసులు మాఫీ అయిపోతున్నాయి పోలీసు ఉద్యోగులు అనుకూలంగా లేక ఖచ్చితమైన వైఖరి తీసుకున్నచోట భూస్వాములో, కాంగ్రెసు శాసన సభ్యులో మంత్రి వర్గాన్ని కదిల్చి ఆ ఉద్యోగులను అక్కడ నుంచి బదిలీ చేయిస్తున్నారు కదిరిలో కాల్లు పొడిచిన ఘటన జరిగింతర్వాత అక్కడి పోలీసు ఉద్యోగి తక్షణం బదిలీ చేయబడ్డాడు మధిర హత్యకు సంబంధించిన హంతకులను పరిశోధించ వచ్చిన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడినుండి ప్రభుత్వాజ్ఞతో తరిమివేయబడ్డాడు ఇవన్నీ యాదృచ్ఛికంగా జరిగిన ఘటనలను కోవడం అసంభవం

ముఖ్యమంత్రి వెల్లడించిన అంకెను పరిశీలిస్తే హత్యా పరిశోధనకూడా చాల లోపభూయిష్టంగా వున్నట్లు వెల్లడవుతోంది సాలుకు రెండున దల హత్యల విషయంలో కేసులు పెట్టేదశ పరకుకూడా పరిశోధన జరగడంలేదు ఈవిధంగా అనేకచోట్ల సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు చెలరేగుతున్నాయి హత్యల వాతావరణం వ్యాపిస్తూంది

ఫలితంగా ఆంధ్రదేశంలో శాంతి భద్రతల పరిస్థితులు చాల ఆందోళన కలిగిస్తున్నాయి కేరళలో శాంతిభద్రతలు కొరవడ్డాయని రుజువుచేసేందుకు అభాండాలను పెరకడం కంటె కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఈ కాంగ్రెసు పాలిత రాష్ట్రం సంగతి గమనించడం ఉచితం ఎక్కడికక్కడ కాంగ్రెసు మంత్రులు యేదో సమాధానం చెప్పి సంతృప్తిపడటం ప్రమాదకరం ఈ కలుషిత వాతావరణాన్ని తుడముట్టించి

ఉభయ సభల ప్రశ్నోత్తరాలు

బోధన్ న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీకి యంత్రాలు

విదేశాలతో బేరాలు జరుగుతున్నట్లు ఆంధ్ర ముఖ్యమంత్రి జవాబు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, డిసెంబరు 17

బోధన్‌వద్ద స్థాపించదలచిన న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీకి యంత్రాలను దిగుమతి చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం విదేశాలతో బేరాలు జరుపుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

శ్రీ డి వి సుబ్బరామయ్య గారి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ ఫ్యాక్టరీ సాధ్యమైనంత త్వరలో నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు

బుల్‌డోజర్లు

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా అఫీసుకు అధీనంలో బుల్‌డోజర్లుఏమీ లేవనీ, 186 కంపుసెట్లు మాత్రమే ఉన్నాయనీ వ్యవసాయ మంత్రి తరపున కార్మికమంత్రి కి సంజీవయ్య గారు శ్రీ నజారుద్దీన్ (కమ్యూ) అడిగినప్రశ్నకు సమాధానంఇచ్చారు ఒక నిర్దిష్ట పథకం క్రింద బుల్‌డోజర్లను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపాలని, కిటిని అద్దెకిస్తే ప్రస్తుతానికైతే తగ్గించే ఉద్దేశ్యం లేదనీ అన్నారు

కేంద్ర లేబొరెటరీ

గింజేళ్లోని కింగ్‌ఇన్‌స్టిట్యూట్‌వలె హైదరాబాదులో ఒక కేంద్ర లేబొరేటరీని ప్రారంభించే ప్రతిపాదన ఉందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ నిరంగరాజు కృష్ణమూర్తిగారడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు దీనికి కనీసం లక్షలు వ్యయం కాగలదన్నారు కేంద్ర ప్రభుత్వం ఎట్టి సబ్సిడీ యివ్వకూడదని కూడా అన్నారు

దాంపూర్ ముస్సుబుచే బంజరు ఆక్రమణ

నెల్లూరుజిల్లా దాంపూర్ ముస్సుబు ఒక ఎకరం 75 సెంట్లను అక్రమ ఆక్రమణ జరిపాడని ఆ రెవిన్యూ ప్రభుత్వం దీనిపైగుకు అనుమతించిందని రెవెన్యూమంత్రి శ్రీ కె వెంకట్రావుగారు శ్రీ సత్యన్న పేరయ్యగారు అడిగిన ప్రశ్నకు శాసనసభలో సమాధానమిచ్చారు

కమ్యూనిస్టు కృష్ణకు సమాధానం చెబుతూ ఇది పదిసంవత్సరాల క్రితం జరిగిందనీ, ఇప్పుడు అమ్మకపుబుకు ఎకరాల భూమి ఉందనీ మంత్రి అన్నారు

శ్రీ కొక్కిలం లక్ష్మీనరసింహం, గ్రామాధ్యక్షులు తమ ఇష్టానుసారం బంజర్లను ఆక్రమించుకోడానికి నిబంధనలు ఒప్పుకుంటాయా అని అడిగారు సాధారణ తహశీల్దారు మంజూరు చేసిన అనుమతి రద్దుచేసి ఆ భూమి తిరిగి ఎందుకు తీసుకోకూడదని అడిగారు ఇదొక విచారణ లేనిది అని సాధ్యంకాదని మంత్రి అన్నారు

గ్రామదానం

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామదానం ద్వారా 480 గ్రామాలు దానంకట్టినవి ఉన్నాయని రెవెన్యూమంత్రి శ్రీ కె వెంకట్రావుగారు శ్రీ కాశిరెడ్డి కృష్ణకు సమాధానం ఇచ్చారు దీనికి కనీస పక్షం ఎకరాల వ్యయం కాగల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎట్టి సబ్సిడీ యివ్వకూడదని కూడా అన్నారు

హరిజనులకు ఇండ్లస్థలాలు

నెల్లూరుజిల్లా నీలాంరాంపురం, నిడుగుంటపాలెం, పొట్లపూడి, కొత్తపాలెం గ్రామాలలోను, చిత్తూరు జిల్లా కొలతూరు గ్రామంలోను హరిజనులకు ఇండ్లస్థలాలకు భూములు స్వాధీనం, కేటాయింపులకై తగు చర్యలు తీసుకున్నామని సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీ కట్టాభిరామారావుగారు శ్రీ సత్యన్న పేరయ్య ప్రశ్నకు సమాధానం యిచ్చారు

ప్రైవేటు పరీక్షలకు ప్రభుత్వోద్యోగులు

ప్రభుత్వోద్యోగులు వివిధ పరీక్షలకు ప్రైవేటుగా హాజరయ్యే అవకాశం యిచ్చే సమస్యను ఇప్పుడు పరిశీలించడంలేదని విద్యామంత్రి శ్రీ కాశిరెడ్డి, శ్రీ బసవపున్నయ్యగార్ల ప్రశ్నకు సమాధానం యిచ్చారు ఉప ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆంధ్ర యూనివర్సిటీ అటువంటి అవకాశంయిచ్చిందనీ, అయితే అక్కడ యూనివర్సిటీ బోర్డు అవకాశం యిచ్చిందనీ అన్నారు

ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బి ఇడి పరీక్షలకు హాజరు కాగోరే బి ఎ లకు సాయంకాలం తరగతులు పెట్టే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉందన్నారు ఆంధ్ర యూనివర్సిటీ ఉన్న ప్రాంతాన్ని బట్టి అక్కడ తగు అవకాశంలేదన్నారు

ప్రాథమికోపాధ్యాయులకు భీమా సౌకర్యాలు

ప్రాథమికోపాధ్యాయులకు భీమా సౌకర్యాలను అమలుపరిచే ప్రతిపాదన ఆలోచనలో ఉందని విద్యామంత్రి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానం యిచ్చారు

ఉపాధ్యాయులు యిబ్బందులు పడుతున్న సందర్భాలు అటువంటి పాఠశాలలన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం దని మంత్రి అన్నారు

నూజివీడు సహకార గృహ నిర్మాణం

నూజివీడులో సహకార గృహ నిర్మాణ సంఘం కట్టిన మూడు దర భాగాలను ప్రభుత్వం ఆమోదించిందనీ ఈ 21 కేలు ఈ నిర్మాణాలకు అవుతుందనీ అన్నారు

పాఠశాలలు శనివారం సెలవులు

శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, డిసెంబర్ 16

శనివారాలలో మధ్యాహ్నం సెలవు గాక పూర్తి సెలవు ప్రకటించాలని కత్తిర అభ్యర్థనను విద్యాశాఖ అంగీకరించలేదని, సంవత్సరంలో రెండు వందల రోజులు ప్రతి సెకండరీ స్కూలు పని చేయాలనీ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

శ్రీ నిరంగరాజు రామకృష్ణయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి పైవిధంగా అన్నారు

శ్రీ నిరంగరాజు రామకృష్ణయ్య శనివారాలు పూర్తి సెలవు యిస్తామంటూ కొండకందల రోజులు పనిచేసేటట్టు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

మంత్రి ప్రతివారం 39 పీరియడ్లు నడపాలి ఇన్ని పీరియడ్లు అయిదు రోజుల్లో పెట్టడం సాధ్యం కాదు అందువల్ల శనివారం ఒకపూట పని చేయకతప్పదు

మరో ఉపప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ సామర్థ్యం దృష్ట్యాకూడా శనివారం ఒకపూట పనిచేయకలసివస్తోందన్నారు

శ్రీ పి శ్రీరామమూర్తి శనివారం సగంరోజు పని ప్రవేశపెట్టిన తరువాత స్కూలు ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత ఏమైనా తగ్గిపోయిందా? మంత్రి తీసివే స్కూలు ఫైనల్ పరీక్షా ఫలితాలకూ ఏమీ సంబంధం లేదు

అనంతపురంజిల్లా ప్రాథమిక పాఠశాలలు

అనంతపురం జిల్లాలోని 227 ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనుకున్నదనీ, ఇందుకు తగు చర్యలు తీసుకుంటున్నామనీ విద్యామంత్రి శ్రీ నిరంగరాజు కృష్ణమూర్తిగారి ప్రశ్నకు సమాధానం యిచ్చారు

ఉపప్రశ్నకు సమాధానంయిస్తూ రిజిస్టర్డు సొసైటీలు, స్థానిక సంస్థలు, నడిపే పాఠశాలలను స్వాధీనపరచుకొనే ఉద్దేశ్యం లేదన్నారు

సెల్లూరులోని బి ఆర్ పి హైస్కూల్ సెకండరీ స్కూలును ప్రభుత్వం తీసుకొనే ఉద్దేశం లేదన్నారు

విద్యుచ్ఛక్తి బోర్డు

రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి బోర్డును 1959 ఏప్రిల్‌లో నెలకొల్పవచ్చునని నిటిపొడల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జె వి నరసింగరావు, శ్రీ డి వి సుబ్బరామయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు బోర్డును ఏర్పరచడం లాభదాయకం కాకపోయినప్పటికీ కేంద్రచట్టం ప్రకారం దానిని ఏర్పరుస్తున్నామన్నారు

అఖిలపక్షకమిటీలు

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయం ఇది చాల ప్రాముఖ్యమైన నిర్ణయం తీసిన వెంటనే అమలు జరపాలి

కొండవీడి గ్రామ సహకార సంఘాలను గురించిన నిర్ణయం గ్రామసంఘాలతో ప్రారంభించాలనుకున్నామనేది ఉపసంహరించేశాను ఏ దెనిమిది గ్రామాల సహకార సంఘాలనుగాని, అంతకన్న ఎక్కువను గాని ఏకంచేయడం ఆ తరువాతి దశ సహకారసంఘాలం పేరట్టివరపతి సంఘాలుమాత్రమే కాదు గ్రామఆర్థిక వ్యవహారాలన్నీ టికీ సంబంధించి సంస్థలుగా అవి ఉండాలి

ఈ సహకార సంఘాలు చక్కగా ఎదిగితే ఇతర ధాన్యాల సత్రం, పిల్లర సంపకం కూడ అమలుపరచి సాధ్యమే అని సాధ్యమే అని ప్రధాని సెలవిచ్చారు

సహకార వ్యవసాయం ఇతర పద్ధతులను ప్రదర్శించేందుకై ప్రభుత్వమే త్రత్యేక ఆదర్శ క్షేత్రాలను నిర్వహించవచ్చు అని ప్రధాని సెలవిచ్చారు

బీళ్ళ సమస్య

శరవేగంగా పరిష్కరించవలసిందిగా మిగిలిపోయిన మరొక సమస్య సాగుకు లాయకమైన బీళ్ళ సమస్య రెక్కలు తీసి యాడగా దేశం మొత్తం మీద ఇలాంటి బీళ్ళు పదకొండుకోట్ల ఎకరాలున్నవని తేలింది దీంలో నాలుగోవంతు సాగయినా కేవలం రెండో వంతు లాభం చేకూరుతుంది

ఉమ్మడి వ్యవసాయం

ఉమ్మడి వ్యవసాయంవల్ల గట్టు పోతాయిగాని, కాటాలు తేడా చేసుకొంటూయి ప్రతి స్వంత కాలికీ వారి కాటా కష్టం ఇందువల్ల ఉత్పత్తి పెరుగుతుంది గ్రామ సామూహిక అవసరాలకు పోగా కొంత భూమిని కేటాయించడంకూడా ఇందువల్ల సాధ్యపడుతుంది ఇదీ అనర్థం అయితే మంచి దశగా ఒకరోజున సహకరించడం ఆ తరువాత ఉమ్మడి వ్యవసాయం ఉంటుంది

కొత్తగా సాగులోనికి వచ్చే భూములన్నీ ఉమ్మడి వ్యవసాయాన్ని వెంటనే అమలుజరపవచ్చు

మేలురకపు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించేందుకై ప్రభుత్వమే త్రత్యేక ఆదర్శ క్షేత్రాలను నిర్వహించవచ్చు అని ప్రధాని సెలవిచ్చారు

సహకార వ్యవసాయం భారతదేశంలో జయప్రదం కాకపోతే అని ఒక విలేఖరి అడిగాడు

"సిద్ధాంతాల మీద అటుంచండి చిన్న చిన్న కమతాలు ఒక పెద్ద సమస్యగా తయారయిన భారతదేశంలో సహకార వ్యవసాయం తప్పితే మరో మార్గం లేదు" అని ప్రధాని సెలవిచ్చారు అన్నారు

వ్యక్తులచేతుల్లో పెద్ద పెద్ద భూఖండాలను ఉంచడమూ, లేదా చిన్న భూములను కలిపి, పెద్ద భూములుండి పొందగల ఫలితాన్ని సాధించడమూ ఈ రెంటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి

సహకార వ్యవసాయంక్లుప్తంగా లాభాలను వివరిస్తే రైతులకుగల అభ్యంతరాలు తొలగిపోగలవని సెలవిచ్చారు

బంజర్ల పంపకం నిబంధనలు

శ్రీ గుంటూరు బాపనయ్య గారి ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 16

బంజరు భూముల పంపకాలలో ఒక ఎకరం మాగాణి, అయిదెకరాల మెట్ట యిచ్చే నిబంధనను కొత్తగా మంజూరు భూములకు వర్తింపజేయాలి గాని యింతకు క్రితం పాగులో ఉన్న భూములకు వర్తింపజేయరాదని నిన్న శాసనమండలిలో జరిగిన చర్చలో శ్రీ గుంటూరు బాపనయ్యగారు అన్నారు

రిజర్వుచేయబడిన భూములు లాంటివి, పంచిపెట్టదలచిన భూములు పెండ్ల తహశీల్దార్ల ఆఫీసులవద్ద, కరణాలు ఇళ్ళవద్దలీస్టులుపెట్టాలన్నారు ఆ యా గ్రామాలకువెళ్ళి విచారణచేసి ప్రజల అభిప్రాయంలో ఈ రెండు రకాలవారికిలాభం తయారు చేయాలన్నారు

మిని తాలూకా విశ్వనాథపల్లిలో తండు భీమయ్య అనే ఒక హరిజన రైతు, ఒక రాజకీయపార్టీకు చెందిన పొలంలో పాగుచేస్తుండగా హరిజన రైతుకు పెట్టాలని విధించారనీ, రాజకీయపార్టీకు విధించలేదనీ అన్నారు

మంత్రి జోక్యం కల్గించుకొని ఆ రాజకీయ పార్టీకు కూడా పట్టా పుచ్చవనీ, అందువలన విధించలేదనీ అన్నారు

శ్రీ బాపనయ్య మాట్లాడుతూ యిలాంటి పరిస్థితిని అరికట్టి పేద హరిజనులకు పెట్టాలని విధించమంటూ దూరాలాలన్నారు

భూమిని నమోదు తహశీల్దారుపై డిప్యూటీ కలెక్టరుకు అప్పీలు చేసుకొనే హక్కుండాలని అన్నారు పిటీషన్లు తదితర విషయాలను కరణాలకే క్రాయించుకోవాలనడంవల్ల అంచనా ఆదరం పెరుగుతుందనీ ఒకే నెలలోనే అనేకమంది యిచ్చిడబ్బు గుంజారనీ అన్నారు ఇలాంటి ఉపద్రవాలను నివారించాలనీ, పంచదగిన భూములు పంచదగిన వారికి పంచి పెట్టడం అన్నారు

రిజర్వుచేయబడిన భూములు లాంటివి తప్పనిసరి అయితే ఇతర ప్రదేశాలలో ఉన్న భూములకు వర్తింపజేయరాదని నిన్న శాసనమండలిలో జరిగిన చర్చలో శ్రీ గుంటూరు బాపనయ్యగారు అన్నారు

రిజర్వుచేయబడిన భూములు లాంటివి, పంచిపెట్టదలచిన భూములు పెండ్ల తహశీల్దార్ల ఆఫీసులవద్ద, కరణాలు ఇళ్ళవద్దలీస్టులుపెట్టాలన్నారు ఆ యా గ్రామాలకువెళ్ళి విచారణచేసి ప్రజల అభిప్రాయంలో ఈ రెండు రకాలవారికిలాభం తయారు చేయాలన్నారు

మిని తాలూకా విశ్వనాథపల్లిలో తండు భీమయ్య అనే ఒక హరిజన రైతు, ఒక రాజకీయపార్టీకు చెందిన పొలంలో పాగుచేస్తుండగా హరిజన రైతుకు పెట్టాలని విధించారనీ, రాజకీయపార్టీకు విధించలేదనీ అన్నారు

మంత్రి జోక్యం కల్గించుకొని ఆ రాజకీయ పార్టీకు కూడా పట్టా పుచ్చవనీ, అందువలన విధించలేదనీ అన్నారు

శ్రీ బాపనయ్య మాట్లాడుతూ యిలాంటి పరిస్థితిని అరికట్టి పేద హరిజనులకు పెట్టాలని విధించమంటూ దూరాలాలన్నారు

భూమినమోదు తహశీల్దారుపై డిప్యూటీ కలెక్టరుకు అప్పీలు చేసుకొనే హక్కుండాలని అన్నారు పిటీషన్లు తదితర విషయాలను కరణాలకే క్రాయించుకోవాలనడంవల్ల అంచనా ఆదరం పెరుగుతుందనీ ఒకే నెలలోనే అనేకమంది యిచ్చిడబ్బు గుంజారనీ అన్నారు ఇలాంటి ఉపద్రవాలను నివారించాలనీ, పంచదగిన భూములు పంచదగిన వారికి పంచి పెట్టడమే అన్నారు

బీళ్ళ సమస్య

శరవేగంగా పరిష్కరించవలసిందిగా మిగిలిపోయిన మరొక సమస్య సాగుకు లాయకమైన బీళ్ళ సమస్య రెక్కలు తీసి యాడగా దేశం మొత్తం మీద ఇలాంటి బీళ్ళు పదకొండుకోట్ల ఎకరాలున్నవని తేలింది దీంలో నాలుగోవంతు సాగయినా కేవలం రెండో వంతు లాభం చేకూరుతుంది

ఉమ్మడి వ్యవసాయం

ఉమ్మడి వ్యవసాయంవల్ల గట్టు పోతాయిగాని, కాటాలు తేడా చేసుకొంటూయి ప్రతి స్వంత కాలికీ వారి కాటా కష్టం ఇందువల్ల ఉత్పత్తి పెరుగుతుంది గ్రామ సామూహిక అవసరాలకు పోగా కొంత భూమిని కేటాయించడంకూడా ఇందువల్ల సాధ్యపడుతుంది ఇదీ అనర్థం అయితే మంచి దశగా ఒకరోజున సహకరించడం ఆ తరువాత ఉమ్మడి వ్యవసాయం ఉంటుంది

కొత్తగా సాగులోనికి వచ్చే భూములన్నీ ఉమ్మడి వ్యవసాయాన్ని వెంటనే అమలుజరపవచ్చు

మేలురకపు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించేందుకై ప్రభుత్వమే త్రత్యేక ఆదర్శ క్షేత్రాలను నిర్వహించవచ్చు అని ప్రధాని సెలవిచ్చారు అన్నారు

సహకార వ్యవసాయం భారతదేశంలో జయప్రదం కాకపోతే అని ఒక విలేఖరి అడిగాడు

"సిద్ధాంతాల మీద అటుంచండి చిన్న చిన్న కమతాలు ఒక పెద్ద సమస్యగా తయారయిన భారతదేశంలో సహకార వ్యవసాయం తప్పితే మరో మార్గం లేదు" అని ప్రధాని సెలవిచ్చారు అన్నారు

వ్యక్తులచేతుల్లో పెద్ద పెద్ద భూఖండాలను ఉంచడమూ, లేదా చిన్న భూములను కలిపి, పెద్ద భూములుండి పొందగల ఫలితాన్ని సాధించడమూ ఈ రెంటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి

సహకార వ్యవసాయంక్లుప్తంగా లాభాలను వివరిస్తే రైతులకుగల అభ్యంతరాలు తొలగిపోగలవని సెలవిచ్చారు

ఇరిగేషన్ సౌకర్యాలు

ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి శ్రీమతి కమలాదేవి నిరసన

హైదరాబాద్, డిసెంబరు 17

భువనగిరి తాలూకాలో నీటి పారుదల సౌకర్యాలను పెంపొందించే విషయంలో ప్రభుత్వం కొత్తగా శ్రద్ధ మాటం లేదని శాసన సభలో కమ్యూనిస్టు ప్రజాతంత్ర సభ్యురాలు శ్రీమతి ఆచంట కమలాదేవిగారు నల్లగొండ జిల్లా పరిషత్తులపై జరిగిన చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ తెలియజేశారు

ఈ తాలూకాలో ఒకానొక చెరువును పునరుద్ధరించిన తర్వాతకూడా, ఆ చెరువుక్రింద సాగుయోగ్య భూమి ప్రమాణాన్ని తగ్గించారనీ దానివల్ల ఆ చెరువుక్రింద భూములగల రైతులు నష్టపడతారనీ తన్నారు

విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి లోపభూయిష్టంగా వుంది ఈ విషయంలో ప్రభుత్వం శేషలు లాభదృష్టితో ప్రవర్తించాలి గాని, అధికారోత్పత్తి తోడ్పడే నిమిత్తం విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలన్న తలంపు ప్రభుత్వానికి అవలంబిస్తున్నట్టే కన్పించదని ఆమె విమర్శించారు

మంత్రుల పర్యటన కార్యక్రమాలకు ఆశాభంగం లేకుండాపోతున్నదని కూడా ఆమె విమర్శించారు

(వి వి)

కాంగ్రెసు ప్రచురణల అమ్మకం

శాసనమండలిలో ప్రశ్న

హైదరాబాద్, డిసెంబరు 16

కాంగ్రెసు పార్టీ ప్రచురించిన "తడకొండేళ్ళ స్వాతంత్ర్యం" అన్న గ్రంథాన్ని, పటేల్ గ్రంథాన్ని శాసనసభా యంత్రంద్వారా శాసన సభ్య, శాసనమండలి సభ్యులందరికీ పంపిణీచేయటం జరిగిందని ఇవే అవకాశాన్ని విరసా రాజకీయపార్టీల ప్రచురణలకు కూడా కలుగచేస్తారా అని శాసనమండలిలో సోషలిస్టుసభ్యుడు శ్రీ వై ఎస్ రావు ప్రశ్నించారు సభాధ్యక్షులు ఈ విషయాన్ని తమ దృష్టిలోకి తీసుకోవాలని ఆయన కోరారు

మంత్రి జె వి నరసింగరావుగారు జవాబిస్తూ, ఈ పుస్తకాలను శాసన సభ్యులకు శాసన సభ యంత్రం ద్వారా అందజేయటం సమర్థనీయమేనని వాదించారు ఎదురుంటే, ఈ గ్రంథాలలో సమాచారం కాకపోతే సంతకం పుచ్చుకున్నారు

శ్రీ వై ఎస్ రావు అలాగయితే ఇతర పార్టీల ప్రచురణలలో కూడా కాకపోతే సమాచారం పుట్టుకొస్తుందా!

ఈ విషయం గురించి శాసనసభ సెక్రటేరియట్ పరిశీలిస్తుందని సభాధ్యక్షులు చెప్పారు (వి వి)

ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమణ

విజయవాడ, డిసెంబరు 17

ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు గత 3 రోజులుగా సెలవుపెట్టి పనులలోకి వెళ్ళకుండా వుండ్డం కార్యక్రమాన్ని నేటితో విరమించారు

విశాఖపట్టణంలో ఈ బ్యాంకు ఏజంటు ఒక జవానును తప్పించడం చేయడంవల్ల ఈపరిస్థితి ఏర్పడింది ఇప్పుడు మేనేజమెంటు ఆ జవానును తిరిగి పనిలోకి తీసుకొని విచారణ జరుపుటకు ఒప్పుకున్నారని తెలుస్తున్నది ఈనేపథ్యంలో ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు నిన్న శ్రీ డి కృష్ణమూర్తిగారి అధ్యక్షతన దాన్గా కడపలో ఒకసమావేశం జరిపి సమ్మె విరమించాలని నిర్ణయించారు

ఆహార సమస్యపై ప్రభుత్వ నిర్లక్ష్యం

ఆంధ్రశాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బసవారెడ్డి శంకరయ్య విమర్శ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, డిసెంబరు 17

ఆహారసమస్య విషయంలో ఆంధ్ర ప్రభుత్వం ఉదాసీనతను ప్రదర్శిస్తున్నదని శాసన సభలో కమ్యూనిస్టు ప్రజాతంత్రపక్షసభ్యుడు శ్రీ బసవారెడ్డి శంకరయ్యగారు నల్లమోటరీ బ్లాక్‌మార్కెటు వర్తకులపై నిన్న జరిగిన చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ చెప్పారు

ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరివల్ల నెల్లూరుజిల్లాలో ఆహార సమస్య తీవ్రరూపం ధరించినదనీ, అనేకచోటులలో ప్రజలు తిరుగుబాటు చేయబడ్డారనీ అన్నారు

ప్రభుత్వం కనీస ప్రజల సహకారం పొందగలిగితే ఆహారసమస్యను కొంతగా పరిష్కరించటానికి ఎలా వీలున్నదో కేరళ నిరూపిస్తున్నదనీ కేరళరాష్ట్రం ఆహార పదార్థాల విషయంలో తమకు రాష్ట్రమైనప్పటికీ అక్కడి ప్రభుత్వం ప్రజల సహకారంతో ఆహారసమస్యను సంతృప్తికరంగా పరిష్కరించగలుగుతున్నదన్నారు

నెల్లూరు జిల్లాలో లక్ష ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావటానికి దోహదమిచ్చే కాలవ్ పనులను త్వరపరచనీ, ఈ ప్రాజెక్టుకు మొత్తం కోటి రూపాయలకు మించి ఖర్చు కాదనీ శ్రీ శంకరయ్యగారు అన్నారు అలాగే దక్ 50 కేలు మొత్తంలో నిర్మించటానికి వీలైన అల్లూరు చార్జ్ డ్రైయిన్ స్కీమును కూడా పూర్తి చేయాలని అడుగుకోరారు

వ్యవసాయ సంస్కరణల విషయంలో ప్రభుత్వం చెప్పేమాటలకు చేసే పనులకు పొంతనే కన్పించటం లేదు కౌలుదార్లరక్షణవిషయంలోనూ అంతే అర్థమూరు ఉప ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు మంత్రులు సాగిస్తున్న ప్రచారం చాలా ఆక్షేపణీయమైనది. కాంగ్రెసుకు వోటువేస్తేనే స్థానిక ప్రజల సమస్యలను తీర్చటానికి ప్రభుత్వం పూనుకొంటుందని మంత్రులు ఓటర్లకు ఒక విధంగా చెప్పివస్తున్నారని శ్రీ శ

కైరలూరు తాలూకా సురకాయ పాలెంలో పంచాయితీబోర్డు ఎలిమెంటరీ పాఠశాలా భవనానికి ఈనెల 15 వ తేదీ కైరలూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ ప్రారంభోత్సవం చేశారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనికి నీలం చేసిన టెండర్లు శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారి వారి ఆఫీసులో ది 14-1-59 సా 4 గం వరకు తీసుకోబడును అవసరమైన వివరములకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారికి దరఖాస్తు చేసుకోవలెను టెండరు డాక్యుమెంట్లకు వరఖాస్తు ఆఖరు తేదీ 5-1-59

పనిపేరు ఒంగోలు తాలూకాలో అల్లూరగ్రామము వల్లకాను ముసేగు నివారణకుగాను, కంట్రాక్టు వివరము నె 2, టెండరు డెప్యూలు ఖరీదు రు 10-20, ప్రథమ ధరావత్తు రు 8880, అదనపు ధరావత్తు రు 8880

(సం) ఎ కృష్ణారెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు
విజయవాడ సర్కిల్

నాగార్జున సాగర్ డామ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బిల్డింగ్సు అండ్ రోడ్సు డివిజన్ వారిచే ఆంధ్రప్రదేశ్, గుంటూరుజిల్లా, కృష్ణాదు తాలూకా విజయపురి సౌత్ పోస్టు, కడిగట్టు డామ్ సైట్ అనే అడ్రసు కలవారి ఆఫీసునందు ది 20-1-1959 మధ్యాహ్నం గం 4 లకు తీసుకోబడును టెండరు ఫారములు తదితర జాబితాలు టెండర్లు ది 1-1-1959 నుండి 12-1-1959 వరకు ప్రతి పనికి రు 10 చొప్పున చెల్లించి పైవారి ఆఫీసు పనిచేయుకాలములో తీసుకోవచ్చును

టెక్నికల్ క్వాలిఫికేషన్ సెటిఫికేట్ ధరావతులు టెండరు మొత్తానికి 1,870,00 పని పూర్తి చేయుటకు కేటాయించిన కాలపరిమితి 4 మాసములు

కాంట్రాక్టు ఫారం లంప్‌సమ్

(సం) టి వి నారాయణస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బిల్డింగ్సు అండ్ రోడ్ డివిజన్, 14-12-58

టెండరు నోటీసు

కావుచంద్రపురం తాలూకా చొప్పెల్ల పంచాయితీబోర్డు తాలూకా రోడ్డుకు గ్రామాలు పరచుట వగైరా సుమారుగా 4000/ జాన్సులు మూపాయల పనులు చేయించుటకు టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచేత చొప్పెల్ల పంచాయితీ ఆఫీసులో 30-12-58 మధ్యాహ్నము 2 గంటలకు తీసుకోబడును టెండరు మరతులు, యితర వివరములు పంచాయితీ ఆఫీసులో పనిచేయుగంటలలో పొందవలెను టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3 గంటలకు తెరవబడి భాగస్వులవారు సమక్షమున మూటికి రు 5/- అందు రూపాయల చొప్పున టెండరు ధరావతు కట్టవలెను

తోరాటి సత్యం గ్రామము, ప్రెసిడెంటు, చొప్పెల్ల పంచాయితీ

ఒంగోలు సబ్ కలెక్టరు వద్దకు 1500 పేదప్రజల రాయబారం

బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇళ్లస్థలాలు కేటాయించాలని వినతి

ఒంగోలు, డిసెంబరు 16

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాకు చెందిన 77 గ్రామాల నుండి సుమారు 1500 మంది వ్యవసాయ కార్మికులు, పేదరైతులు మొన్న సాయంత్రం ఊరేగింపుతో ఒంగోలు సబ్‌కలెక్టరు వద్దకు రాయబారం వచ్చారు బంజరు భూములను తమకు ఉచితంగా పంచి, పట్టాలు యివ్వాలని, ఇండ్లస్థలాలు కేటాయించాలని కోరారు

ఈ రాయబారంలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ కనుపర్తి మాలకొండయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ తురిమెళ్ళ గోవిందయ్యగార్లుకూడ పాల్గొన్నారు

బంజరు సమస్యపైన, ఇండ్లస్థలాల సమస్యపైన మొత్తం 703 దరఖాస్తులకు పైగా సబ్‌కలెక్టరుకు సమర్పించారు సబ్‌కలెక్టరు వాటిని చాలా ఓర్పుతో పరిశీలించి, తగు సమాధానాలు ఇచ్చారు

తాలూకాలో అనేక సంవత్సరాలుగా పేదప్రజలు బంజరు భూములను సాగు చేసు కుంటున్నారు ప్రభుత్వం ఆ బంజరు భూములకు పట్టాలు యివ్వలేదు పైగా సాగుదార్లపై వివరీతమైన పెనాల్టీలు విధిస్తున్నది ముద్దులూరు, కొత్తపట్నం మొదలైన గ్రామాలలో శిస్తాయిజమాదార్లను తొలగించి రాజకీయ బాధితులకు భూములు కట్టబెట్ట ప్రభుత్వమున్నది అంతేగాక ద్రాక్షారపు సంస్థవారికి దీర్ఘకాలపు కౌలు పేరుతో 1400 ఎకరాలభూమినిచ్చింది అలాగే చినకంపాం ప్రాంతంలో మరికొంతమంది భూస్వాములకు బంజర్లు కాళ్లకీదు ఇచ్చింది

తాలూకాలో అనేక గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు యిండ్లస్థలాలు లేక నానాయిబ్బందులు పడుతున్నారు ఇండ్లస్థలాలైతే మరి మన్నెందు సంవత్సరాలుగా పూర్వం దరఖాస్తులు పెట్టుకున్నా యింతవరకు యిండ్లస్థలాలు మంజూరు చేయని గ్రామాలెన్నో వున్నాయి

వ్యవసాయ కార్మికులు, పేద రైతులు 14 వ తేదీ వరకు 10 కిలోమీటర్ల ఒంగోలులోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయానికి చేరాలని పార్టీవారికి సంఘం కార్యకర్తలు దరఖాస్తులు గ్రామాలకు పంపించారు వారు మోటారు లారీలు కట్టుకుని వేలాదిగా ఒంగోలు, చందలూరు, కంకరం, కొణిజేడు, పల్లాపల్లి, వెంకటాపురం, దొడ్డవరం, పాదూరు, చినకంపాం మొదలైన గ్రామాల నుండి 16 25 మైళ్ళ దూరం కాలినడకన ప్రజలు యాత్రలో పాల్గొన్నారు అంతేగాక కొత్తపట్నంనుండి 60 మంది కండ్లగుంట, ప్రాసంగులపాడు, కమిడిపాడు గ్రామాలనుండి 80 మంది ప్రజలు యాత్రలో పాల్గొన్నారు

ఈ యాత్రకు ఒంగోలు తాలూకా కార్యదర్శి శ్రీ యం కు ణ కవరం చెంచయ్య, కె కోటయ్య, పల్లాపల్లి అంజయ్య, స్వామిరెడ్డి, సుబ్బయ్య మొదలయినవారు నాయకత్వం వహించారు

సబ్‌కలెక్టరుకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి ఆయన చాలా ఓర్పుతో ప్రతి గ్రామాన్ని పేరుపెట్టి పిలిచి, ప్రతి వ్యక్తినుండి దరఖాస్తులు స్వయంగా తీసుకున్నారు ఆయా సమస్యల స్వభావాన్ని తెలుసుకునేందుకై దరఖాస్తుదారులను అనేక ప్రశ్నలు వేశారు సబ్‌కలెక్టరు, ఒంగోలు తాలూకా తహశీల్దారు సాయంత్రం 3½ గంటలనుండి రాత్రి 8 గంటలవరకు చాలా ఓర్పుతో దరఖాస్తులను తీసుకున్నారు

రాయబారంలో పాల్గొన్న ప్రజలందరిని ఉద్దేశించి సబ్‌కలెక్టరు యీవిధంగా ఉపన్యసించారు

"పేదరైతువారిలో ప్రతి వ్యక్తికి ఎకరం మాగాణి లేక ఎకరాల పెట్టు చొప్పున పంపకానికి లభ్యమయ్యే బంజరు భూమిని పంచాలని ప్రభుత్వ ఉత్తరవులున్నాయి పంపకానికి ఉద్దేశించిన బంజరు ఆ ధంగానే పంచుతాము మూడవ ప్రాజెక్టులు క్రింద కట్టే బంజర్లకు పట్టాలు యివ్వము అయితే సాగు హక్కును కలుగజేస్తూ అనుమతి పత్రాలు యిస్తాము ప్రజల సమిష్టి ప్రయోజనాలకు ఉపకరించే పోరంబోకులు సాగుదార్లకు పట్టాలు యివ్వము పెనాల్టీలు హెచ్చుగా వున్నాయని భావిస్తే సాధ్యమైనంత వరకు తగ్గించడానికి ప్రయత్నిస్తాము బంజర్లను మాత్రం విడిచిపెట్టకుండా సాగుచేసుకుండి అధికారోత్పత్తిని పెంచండి బంజర్లకు పట్టాలు యిస్తాము, యిండ్లస్థలాలు మంజూరు చేస్తామని కొంతమంది డబ్బు కాజేసు ప్రయత్నిస్తారు అట్టివారి కలలోకడి డబ్బు ఖర్చు చేసుకోకండి ప్రతి సంవత్సరం 'బి' ఫారాలు తప్పనిసరిగా వ్రాయించుకోండి గ్రామకరణాలు 'బి' ఫారాలు సక్రమంగా వ్రాయించుకోకపోతే పైన కోసే ముందు తహశీల్దారుకు దరఖాస్తుపెట్టి సక్రమంగా 'బి' ఫారాలు వ్రాయించుకోండి మీరు వెళ్లిపోతే శిస్తువసూలుగాని, పెనాల్టీగాని తప్పనిసరిగా రశీదులు అడిగి తీసుకోండి

"అనేక గ్రామాలనుండి చాలాకష్టపడి వచ్చారు అందరికీ ఇప్పుడు సేవు ఏమి చేయగలిగింది చెప్పలేను ప్రతి ధరఖాస్తునైన 8 మాసాలలో దర్యాప్తు జరిపిస్తాను సాధ్యమైనన్ని గ్రామాలకు నేనే స్వయంగా వస్తాను విచారించిన తరువాత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చేయగలిగిన సహాయం చేయప్రయత్నిస్తాను ఇంకా వివరాలు నాతో చెప్పాలనుకోవాలనుకున్నవారు తమకాలు ఎప్పుడైనా పన్ను కలుగుతనిమాట్లాడవచ్చును కార్యాలయానికి వచ్చినప్పుడూ చెప్పవచ్చును" అని ముగించారు

రాత్రి 9 గంటల తరువాత కొన్ని గ్రామాల ప్రజలు తిరిగి సబ్‌కలెక్టరును కలుసుకొని వారి సమస్యలను వివరించారు

ఆరోగ్యశాఖాధికారులు గమనిస్తారా?

తిరుత్తని, డిసెంబరు 10

చిత్తూరు జిల్లా తిరుత్తని తాలూకా పారకాయపేట గ్రామంలో మాస్టరు పీకల్లు పెక్కు రంగు అద్దే పరిశ్రమలు పెట్టుకొనివున్నారు రంగు అద్దిన నీళ్ళు అన్నీ ఏదీలోనేవదలి వీధిలంతా మురికి కాల్వగా చేస్తున్నారు అందు మూలంగా గ్రామస్తులు నానా విధములైన వ్యాధులపాలవుతున్నారు పీకలమయం గ్రామస్థులు ఈ మాస్టరు పీకల్లకుగా చెప్పినా, వారిమాట పెడచెవిపెట్టడం జరిగింది ఈ పరిశ్రమలకు ప్రత్యేక స్థలాలంటూ లేవు వారి వారియింట్లోనే పెట్టుకొంటారు ఫ్యాక్టరీ రూల్సును ఒక్కరూ అనుసరించడం లేదు ఎన్నో అర్జీలుపెట్టినా అధికారులు వచ్చి గమనించలేదు

గుంటూరు పట్టణ కమ్యూనిస్టు మహాసభ

గుంటూరు, డిసెంబరు 15

గుంటూరు పట్టణకమ్యూనిస్టుపార్టీ కి మహాసభ ఈనెల 13, 14 తేదీలలో అగ్రహారంలో జరిగింది 72 మంది ప్రతినిధులు హాజరైనారు జిల్లాకమ్యూనిస్టుకమిటీ తరపున పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణగారు సభలో పాల్గొన్నారు

శ్రీయుతులు సూర్యనారాయణ, కృష్ణారావుగార్లు మహాసభకు అధ్యక్షవర్గంగాను, శ్రీయుతులు కపర్తి నాగయ్య, మల్లయ్యలింగం, శ్రీరామమూర్తి, చెన్నయ్య, రామనాగయ్య, సుబ్బారావు, సుగ్రాల గోపయ్యగార్లు పౌరధ్యక్షవర్గంగాను ఎన్నుకోబడ్డారు

పట్టణ పార్టీ, కార్మిక సంఘ కార్యకర్తలను భాస్కరం, నారాయణ, రేవతి రామకృష్ణయ్యగార్ల మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు

పట్టణ పార్టీ నిర్మాణ, రాజకీయ చిత్తు రిపోర్టుపై చర్చలలో 22 మంది ప్రతినిధులు పాల్గొన్నారు చర్చల తదనంతరం కొద్దిపాటి సవరణలతో రిపోర్టు ఆమోదించబడింది

17 మందితో పట్టణ కమిటీ, కార్యదర్శిగా సెక్రటేరియట్ ఏర్పరచబడింది శ్రీకనపర్తి నాగయ్య కార్యదర్శిగా, శ్రీయుతులు కనపర్తి నాగయ్య, మల్లయ్యలింగం, సుబ్బారావు, సూర్యనారాయణ, కృష్ణారావుగార్లు సెక్రటేరియేట్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

పట్టణంలో డ్రైనేజ్ స్కీము అమలు జరిపేటందు, పాటుకు సుష్టయి స్కీమును విస్తృతంచేయాలని, పట్టణంలోని ముఖ్య కూడలి ప్రాంతాలలో పబ్లిక్ పాయిఖానా దొడ్లు, ముఖ్య కేంద్రాలలో రీడింగ్‌రూములు మునిసిపాలిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు

'లాం' గ్రామ యువజన సంఘం

గుంటూరు, డిసెంబరు 14

గుంటూరు తాలూకా లాంగ్రామ యువజన సమావేశం నిన్న రాత్రి జరిగింది

శ్రీయుతులు బొమ్మ చిన్నపరెడ్డి, పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్, కన్వీనర్లుగా, గోరి మల్లికార్జునరావు, ఆకుల వెంకటేశ్వర్లు, వడ్డూరి మల్లికార్జునరావు, నాలాల శివప్రసాదరావు, జంగా బుల్లిరెడ్డి, కళ్యాణం సుబ్బారావు గార్లు సభ్యులుగా తాత్కాలిక ఆగ్రహసైజింగు కమిటీని ఎన్నుకున్నారు

ఆంధ్రప్రదేశ్ యువజనవదస్సుకు సభనుకు ప్రతినిధులను పంపించాలని నిర్ణయించారు

హనుమాన్ జంక్షన్‌లో పశువులసంత ప్రారంభం

హనుమాన్ జంక్షన్, డిసెంబరు 15

హనుమాన్ జంక్షన్‌నందు క్రొత్తగా ఈనెల 8 వ తేదీ శ్రీ కృష్ణానోకల్ పశువులసంత ప్రారంభమైంది ప్రతి బుధవారం ఈ సంత జరుపబడుతుంది.

అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డువారు విజయవాడలో 14 వ తేదీన ప్రారంభమైన చీరల ప్రదర్శనం ప్రారంభకులు జాట్రు జంధ్యాల దక్షిణామూర్తిగారు, ఎగ్జిబిషన్ నడుపుతున్న ఆఫీసరు శ్రీ ఆర్ పి సుబేర్వాల్‌గారు

షిప్‌యార్డు కార్మికుని కుటుంబానికి సాయం

విశాఖపట్నం, డిసెంబరు 16

వరదలవల్ల చనిపోయిన శ్రీదాడి అప్పన్న అనే హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం కార్మికుని కుటుంబానికి గ్రాటిడెరటు ఫండు, గ్రాట్యూటీల వెల్లింపులో పాటు నెలకు రూ 10/- చొప్పున ఒక యేడాదిపాటు సహాయం యివ్వటమే గాక షిప్‌యార్డు అధికారుల ఉత్తర్వులు జారీ చేశారు

అంతేగాక, షిప్‌యార్డు వైద్యులు ఉమ్మడి సంక్షేమ నిధి నుండి నెలకు రూ 10/- చొప్పున ఒక యేడాదిపాటు సహాయం యివ్వటానికి ఆ నిధి నిర్వాహకులు మంజూరు చేశారు

నూనెగానుగ పారిశ్రామికుల సభ

పెనుగొండ, డిసెంబరు 16

తణుకు తాలూకా పెనుగొండ పరిసరగ్రామాలలోని నూనెగానుగ పారిశ్రామికుల సమావేశం నిన్న పెనుగొండలో శ్రీ వరద సత్యంగారి అధ్యక్షతను జరిగింది సమావేశాన్ని జిల్లా నూనె గానుగుల యూనియన్ శ్రీ యస్ యస్ యస్ ప్రకాశరావుగారు ప్రారంభించారు

పెనుగొండ నూనెగానుగ ఉత్పత్తి, విక్రయసహకారసంఘం, పెనుగొండ అను పేరుతో సంఘాన్ని స్థాపించుటకు సహకారసంఘాల ఆక్టుప్రకారం రిజిస్టరీ చేయించుటకు, ప్రస్తుతం సంఘ వ్యవహారాలు జరుపుటకు శ్రీ కొల్లి చిట్టిబాబుగారిని చీఫ ప్రమోటరుగా నియమించారు

ఉపాధ్యాయుని కుటుంబానికి టీచర్స్ యూనియన్ తోడ్పాటు

కొత్తగూడెం, డిసెంబరు 6

స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ మరణించిన శ్రీ భాస్కరయ్యగారి కుటుంబానికి తోడ్పడుటకు ఉపాధ్యాయులు సమావేశమై శ్రీ ఏ వి సుబ్బారావుగారు గౌరవ కోశాధికారిగా, ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘం నియమించారు

తలయారులచే వెట్టిచాకిరి

పెర్కలి, డిసెంబరు 14

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ పెర్కలికి వచ్చిన సందర్భములో పెర్కలి తాలూకా తలయారులతో మూడుదినాలు నిర్బంధంగా వెట్టిచాకిరి చేయించుకున్నారు

పెర్కలిలో చిన్న కర్తలు నుండి నిర్బంధముగా ఎనిమిది ఓలు వగైరా ద్వారా చందాలు వసూలు చేశారు చందాలిచ్చిన కర్తలు వగైరాలు సభకు వస్తే పోలీసులు రానుండా ఆపివేశారు

ఆచంట యువజనుల సమావేశం

ఆచంట, డిసెంబరు 16

నర్సాపురం తాలూకా ఆచంట గ్రామ యువజన సమావేశం ఈనెల 14 వ తేదీ శ్రీ కోమారి పుల్లారావు గారి అధ్యక్షతను జరిగింది

ఈ క్రింది వారితో ఆర్గనైజింగు కమిటీని ఎన్నుకొన్నారు

శ్రీయుతులు కోమారి పుల్లారావు గారు (అధ్యక్షులు) పరిమళ్ల నాగేశ్వరరావు (కార్యదర్శి) తోరం సత్యనారాయణ, తమ్మిశాడి సూర్యనారాయణ, సెక్కంటి వరసింహారావు, తమ్మిశాడి వరసింహమూర్తి, గోపిశాడి సత్యనారాయణ, బలుసు వీర్రాఘవులు, సెక్కంటి వెంకట్రావు

ప్రకాశ్ యువజన సదస్సుకు ఏడుగురిని ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు

యువజనసంఘ నిధికై శ్రమదానం

యర్రగుంటపల్లి, డిసెంబరు 16

కొంతలపూడి తాలూకా యర్రగుంటపల్లిలో ఎనిమిదిమంది యువకులు, విద్యార్థులు 13,14 తేదీలలో కట్టెలకు, కప్పనూపిడి పనులకు వెళ్లి శ్రమరూపంగా వచ్చిన డబ్బు గ్రామయువజనసంఘ నిధికి ఇచ్చారు

సభలు సమావేశాలు

విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ వరకట్న నిషేధ మహాసభలు ఈనెల 28వ తేదీజరుగుతాయి శాసనసభ్యురాలు శ్రీ కాశేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేస్తారు శాసనసభ్యురాలు శ్రీమతి ఎల్లాప్రగడ సీతామహాలక్ష్మిగారు అధ్యక్షత వహిస్తారు

♦ ♦ ♦

నర్సారావుపేట తాలూకా రైతు సంఘ కార్యకర్తల సమావేశం యీ నెల 20 వ తేదీ ఉదయం 11 గంటలకు కంకవరం గ్రామంలో జరుగుతుంది

♦ ♦ ♦

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం రాజమండ్రి జిల్లా పార్టీ ఆఫీసులో ఈ నెల 21 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 22 వ తేదీ 12 గంటల వరకు జరుగుతుంది భోజనానంతరం గెద్దనపల్లి మహాసభకు వెళ్ళవలసి వుంది కనుక జిల్లా కమిటీ సమావేశం మహాసభ జరిగేచోటనే జరుగుతుందని తెలియచేయటమైంది కాని, కొన్ని కారణాంతరాల వలన రాజమండ్రిలోనే జరుగుతుంది

ఒంగోలు మునిసిపాల్టీవారికి గడ్డలగుంట పాలెంలో నిర్మించబడిన రేడియో రూమును ఒంగోలు జిల్లా కలెక్టరు హాలీమ్‌గారు తెరిచారు

బజారు ధరలు

విజయవాడ, డిసెంబరు 18

[మధ్యాహ్నం గం 1 వరకు]

బంగారం ధరలు

నూలిమి	పాట్లా	118 12	0
	మూన	112 4	0
	నవరసు	75 0	0
కెండి	100 తులములు	188 8	0
	తులము	1 15	0

ధాన్యం ధరలు — కొత్తవి

24 సెంబరు	క	25	0 0
కంకణాలు		28	0 0
12 సెంబరు		22	0 0
అక్కర్లు		21	8 0
తమలు		21	0 0

బియ్యం ధరలు — కొత్తవి

24 సెంబరు	క	58	0 0
కంకణాలు		56	0 0
12 సెంబరు		54	0 0
అక్కర్లు		58	0 0
తమలు		58	0 0
కొనాయిలి		52	0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ		49	0 0
కందులు		63	0 0
పచ్చపెసలు 280		80	0 0
పచ్చపెసలు (పొట్టని)	52/-	60	0 0
పెసరలు (పేరాలి)		50	8 0
పెసరలు (పంబాలు)		50	8 0
శనిగలు (26కంచాలు)	24/-	26	0 0
శనగలు (కొత్తవి)	41/-	43	0 0
ఆముదాలు		89	8 0
కందిదార (ఉయ్యూరు)		104	8 0
కొబ్బరినూనె డబ్బా		41	4 0
పల్లంలి మణుగు		11	4 0
బెల్లం	పాకపు	4 6-0	6 4 0
మిర్చి	,,	17/-	24 0 0
పసుపు	,,	1-9 0	2 8 0
చింతపండు	,,	5 8-0/-	6 12 0
నువ్వులనూనె	,,		88 8 0
పేరుకనగపప్పు 177 పౌ			
జగ్గయ్యపేట	కొత్తపప్పు	56	0 0
	పల్లగొండ	57	0 0
నూనె మణుగు		16	8 0

రేడియో

శనివారం డిసెంబరు 20

విజయవాడ

ఉదయము 6-30 సుభోదయము, 6 40 భక్తిరంజని; 7-0 (తె వా), 7-15 వయొలిన్, 7-45 హైద్రాబాద్ నుండిరిలే, మధ్యాహ్నం 1 0 వనితావాణి, 1-30 కదుర మణి అయ్యర్, 1 50 (తె వా,) 2-0 బొమ్మరిల్లు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థులకు, 7 0 (తె వా) 7-15 గ్రామస్థులకు 7-30 'సంగీతోత్సవం (మద్రాస్‌నుండిరిలే), 9 0 (ఆం వా) 9 15 హైద్రాబాద్‌నుండిరిలే, 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండిరిలే), 11-0 సమాప్తి

హైద్రాబాద్ (వి)

ఉదయము 6 30 సుప్రభాత్, 7 0 (తె వా), 7-15 విజయవాడ నుండిరిలే, మధ్యాహ్నం 12 30 వయొలిన్ 1-0 విజయవాడనుండిరిలే 1 30 హిందూస్థానీ గాత్రసంగీతము, 1-50 తె వా, 2 0 విజయవాడనుండిరిలే, సాయంత్రము 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7 0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 విజయవాడకథలు, 9 0 ఆం వా 9 15 'హాస్యవల్లరి, 9-30 విజయవాడకథలు, 11-0 సమాప్తి

"సంపంగి"
వెజిటబుల్ హెయిరాయిల్

సంపంగి వెజిటబుల్ హెయిరాయిల్ ఒక సీసా కొన్నవారికి అనేక రంగులలో వున్న నివీతార సావిత్రి ఫొటో క్యాలెండరు ఉచితం అన్నిస్టోర్సులలోను లభించును హోల్‌సేల్‌వ్యాపారస్థులకు వ్రాయండి

సాయినాథ్ ఏజెన్సీస్
పో బా నెం 2315 — మద్రాస్ 3

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొనుట సరియైనది

ది వెజిటబుల్ సోప్‌వర్క్సు
కొజికోడ్—1

తన వాగ్దానమును నెరవేర్చి
శిరోజములకు నలుపు నిచ్చు సాధనం

1 నెరసిన జుత్తునకు బచ్చితంగా నలుపు రంగు నిచ్చుటలో వస్మోల్ 3 గుణములు కల్గియున్నది

2 జుత్తునకు లేక మెదడునకు హాని లేకుండా యికముందు జుత్తు నెరవ నీయక నెరసియున్న జుత్తును స్వచ్ఛమైన నల్లని కాంతి నిచ్చునటులు చేయుటకు

3 చుండ్రు బట్టతలలను నిర్మూలించి జుత్తు వత్తుగా పెరుగుటలో తోడ్పడుటకు

4 రోజంతా సౌగమగా మీ జుత్తునుంచి సువాసన వెదజల్లు విజమైన తలనూనెకు

అందుకే వస్మాల్ దీనిని నిత్యము వాడుటవల్ల మీరు సంతృప్తి చెందగలరు జుట్టును నలుపుచేయుటలో స్వచ్ఛమైనది ఒక మాటలో చెప్పాలంటే వస్మాల్ పూర్తి గుణములు నిచ్చు విజమైన తలనూనె

హైజినిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్
పో బా నెం 1192 బొంబాయి 1

తూర్పుగోదావరిజిల్లాకు ఎజంట్లు శారదా ఎజన్సీస్ విజయవాడ—1
ప్రాక్టిస్టులు ఆరిఫ్‌షాప్ విశాఖపట్నం గరికపాటి రంగస్వామిచెట్టి అండ్ సన్స్ కర్నూలు
రవి ఏజన్సీస్ రాజమండ్రి

టెండరు నోటీసు

తరగల్లు పంచాయితీ (గుంటూరు తాలూకా)

యీ పంచాయితీ గ్రామములో ఈ క్రింది పనులకు సీలుచేసిన టెండర్లు ది 24-12-1958 తేదీ సాయంకాలం 4 గంటలకు తీసుకోబడును అదే తేది సాయంకాలం 5 గంటలకు తెరవబడును వివరములకు పంచాయితీ పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

నెం	పని పేరు	ఎస్టిమేటు	డిపాజిట్
		రు	రు
1	మందడం వెంకటపాలెం రోడ్డులో వంతెన	400/	20/-
2	కట్టమీద తర్రనుండి అయి వోలు డొంక వంక పట్టిరోడ్డు	380/	19/
3	హరిజనవాడలో భూమి మరామత్తు	720/	36/
4	చిన కొమ్మశర్ద రోడ్డుపక్క వంతెన కట్టుట, పైపు రివిట్ మెంటు చేయుట	1100/-	55/
5	కేసగారపు పూపయ్యయింటి వద్దనుండి తర్రా కృష్ణమూర్తి యింటివరకు బజారులోని కాయ కమ్మ కట్టి మొత్తు కాయి కప్పు చేయుట	1790/	61 50 nP
6	హరిజనవాడలో పల్లెపోను జాగయ్య యింటివద్ద తూము కట్టుట	210/	11/-

కిడియంపల్లె కొండయ్య
ప్రెసిడెంటు గ్రామపంచాయితీ, తరగల్లు
13—12—58

ఆంధ్ర ప్రదేశ్
యువజన సదస్సు

ఏలూరు కళాక్షేత్రం హాలులో
డిసెంబరు 20, 21 తేదీలలో
ఉదయం 10 గంటలకు ప్రారంభం

ప్రారంభకులు మహాకవి శ్రీ శ్రీ

ఉపన్యాసకులు
శ్రీ శారదా మిత్ర (బెంగాల్)
(ప్రపంచ ప్రజాతంత్ర యువజనసమితి మాజీ కార్యదర్శి)
శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఎం ఎల్ ఏ
శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఏ
శ్రీ రావి నారాయణరెడ్డి ఎం ఎల్ ఏ
శ్రీ టి రాఘవదాసు ఎం ఎల్ సి
శ్రీమతి మానికొండ సూర్యావతి ఎం ఎల్ సి
శ్రీ తిలక్ ఎనీ డైరెక్టర్

ఏలూరు
17-12-58

ఇట్లు
ఆహ్వాన సంఘం

విళంబినామ సంవత్సర
దాంబ్రదమాన మార్గశిరమాసం
శుద్ధ నవమి రా 9-36
ఉత్తరాభాద్ర ఉ 11-30

నోటీసు

శ్రీ జగదీశ చిట్‌ఫండు కంపెనీ
(రిజిష్టర్డు) నెం 1233/57
చిలకలూరిపేట

ఇండియన్ పార్టనర్ షిప్ ఆక్టు 1932 సె॥ 72 అనుసరించి ఈ పై ఫరమయొక్క మేనేజింగు పార్టనర్ అగు శ్రీ అన్నం వెంకట సుబ్బయ్య గారు రిటైరయినందున వారి స్థానే (1) శ్రీ షేక్ మీరా (బాబు) గారిని మేనేజింగు పార్టనరుగాను, (2) శ్రీ షేక్ మహబూబ్ భాషా గారిని వర్కింగు పార్టనరుగాను, 1-11-58 తేదీనుండి ఏర్పాటు చేయడమైనది శ్రీ జగదీశ చిట్‌ఫండు కంపెనీలో జనము ఈ క్రింద ప్రత్యుత్తరములు, యిచ్చి పుచ్చుకొనుటలు అన్నియు యీరోజుండు పై చిరునామాలకు జరుపవలసిందిగా యిందుమూలముగా తెలియపర్చడమైనది

షేక్ మీరా (బాబు),
మేనేజింగ్ పార్టనర్
షేక్ మహబూబ్ భాషా,
వర్కింగ్ పార్టనర్
అన్నం వెంకటసుబ్బయ్య
రిటైరింగు పార్టనర్
చిలకలూరిపేట, 4—12—1958

పేదలకు లీగల్ సహాయం

శాసనసభలో మంత్రి వింత సమాధానం

హైద్రాబాద్, డిసెంబరు 16

పేదలకు లీగల్ సహాయానికి సంబంధించిన పథకం వివరాలను పేర్కొనడం ప్రజాశ్రేయస్సుస్వాస్థ్యా మంత్రిగారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా న్యాయశాఖ మంత్రి చెప్పారు

శ్రీ వావిలాల ప్రజలకు లభించే సహాయాన్నిగూర్చి ప్రజలకే తెలియకుండా దాచేటంత రహస్యమేమిటో వివరిస్తారా? దానిఅర్థం పేదలకులీగల్ సహాయ మనేది ఒక సమస్యగా లేదనేగా?

కేంద్ర ప్రభుత్వ కోరికపైన ఎటువంటి సమాచారాన్నీ దాచందించ లేకుండా వున్నానని మంత్రి దాట వేశారు (ని వి)

వరుడు కావాలి

విడాకులు పొంది యిరవైవేల ఆస్తి, 20 సం॥ల వయస్సున్న కమ్మకులం యువతిని రిజిష్టరు వివాహం చేసుకొనుటకు ఉద్యోగంగాని, వర్తకంగాని, భూస్వామిగా గాని అయిన వరుడు కావాలి ఈ క్రింది వారికి వ్రాయండి

బాత్స సెంట్రల్, C/o విశాలాంధ్ర విజయవాడ-2

మావో పదవీవిరమణ

హాంకాంగ్, డిసెంబరు 17

నవచైనా అధ్యక్ష పదవి నుంచి విరమించాలని మావో సెటుంగ్ చేసుకొన్న నిర్ణయాన్ని చైనాకమ్యూనిస్టుపార్టీ అంగీకరించినట్లు నేడు ప్రకటన వెలువడింది మావో ఎనిమిదేళ్లుగా ఈ అధ్యక్ష పదవిలో వున్నారు

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఇలావుంది

ఈ నిర్ణయం చాలా సమంజసమైనది దీనివల్ల మావో తన శక్తి యుక్తులన్నింటినీ పార్టీకి, ప్రభుత్వానికి సంబంధించిన విధానం, వంథా, సమస్యలకు సంబంధించిన సమస్యలపై కేంద్రీకరించడానికి ఎంతగానో వీలవుతుంది

అంతేగాక ఆయన ప్రభుత్వ వ్యవహారాలలో పనిచేస్తున్న న్యాయపాత్రలలోనంటేకుండా మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంత సమస్యలు సమాలోచనకు మాత్రం దానివల్ల అవసరమైన్నంత వ్యవధి దొరుకుతుంది

ఈ విషయమై పార్టీ కేంద్రకమిటీ చేసిన తీర్మానంలో ఇంకా ఇలా ఉంది

అనేక క్లిష్టపరిస్థితులను తట్టుకొని చైనా జాతిని నుండుకు నడిపించుకు తన్చిన నాయకుడు మావో ఆయన చైనా ప్రజలకు ప్రియతముడు రిపబ్లిక్ అధ్యక్ష పదవిలో శేషపోయినప్పటికీ, ఆయనకు ఈ నాయకస్థానమూ, ఆయనపట్ల ప్రజలకుగల ఈ ప్రేమపోదు

ప్రత్యేక పరిస్థితి ఏదైనా ఏర్పడితే, రిపబ్లిక్ అధ్యక్షబాధ్యతలను మావో స్వయంగా నిర్వహించవలసిన అవసరం వచ్చినప్పుడు, పార్టీనిర్ణయానుసారం, వారిని తిరిగి ఆ స్థానానికి నామినేట్ చేయగల అవకాశం ఎప్పుడూ ఉంటుంది

మావోను ఈ పార్టి అధ్యక్ష స్థానానికి ప్రతిపాదించదలచుకోలేదన్న నిర్ణయాన్ని పార్టీలోనూ, బయటకూడా కార్మికుల సభల్లోనూ, ప్రజాకమ్యూన్లలోనూ, వివిధ కార్యాలయాలలో, పాఠశాలల్లోను, సైనికుల సభల్లోనూ, పూర్తిగా వివరించాలనికూడా కేంద్ర కమిటీ నిర్ణయించింది ఈ విషయమై ఎవరికీ ఏలాంటి దురభిప్రాయాలూ కలగకుండా వుండేందుకు ఇది అవసరమని స్పష్టం చేసింది

వ్యవసాయ కార్మిక పరిశీలన కమిటీ

ప్రతిపక్షాలకు స్థానం నిరాకరణ

హైద్రాబాద్, డిసెంబరు 16

వ్యవసాయ కార్మికుల పని నియమం గురించిన ప్రస్తుత నిబంధనలను సవరించడానికి ఒక కమిటీని నియమించామని కార్మికశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారు శాసనసభలో నేడు శ్రీ జి ఎల్లమందారెడ్డి శ్రీ కాశిరెడ్డిగార్లు అడిగిన ప్రశ్నలకు సమాధానంయిచ్చారు

ప్రశ్న ప్రతిపక్షంనుంచి గాని, బయంగావున్న వ్యవసాయ కూలీ సంఘంనుంచిగాని ప్రతినిధిని ఎందుకు తీసుకోలేదు?

సమాధానం ప్రతిపక్ష, స్వతంత్ర సభ్యులను లేకుండా ఎవరైతే కారణం కృషి చేస్తున్నారో వారినే తీసుకున్నాము అదీగాక కేరళంలో మాట్లాడుతూ పై సంఘాలన్నాయి కాటన్నిటికీ ప్రాతినిధ్యం యివ్వటం సాధ్యం కాదు

ప్రశ్న ప్రభుత్వ "పక్షాలు" మాత్రమే వ్యవసాయ కూలీల కోసం పని చేస్తున్నారా?

సభలో అందరూ సభ్యులు సమాధానం లేదు

ప్రశ్న ఇరవైనాల్గు సంవత్సరాలనుండి రాష్ట్రీయవ్యవసాయకూలీ సంఘం కూలీలలో పనిచేస్తోంది దానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడానికి కారణం?

సమాధానం తొంభై యాడు సంవత్సరాలనుండి పనిచేస్తున్న సంఘాలన్నాయి కాటికి కూడా యివ్వలేదు

ప్రశ్న: అలాంటి సంఘంతేమ ఒక్కటైనా యివ్వగలరా? అదీగాక ప్రతిపక్షం కాంగ్రెస్వాన ఉందని రాష్ట్ర వ్యవసాయ కూలీసంఘంపట్ల వివక్ష చూపుతుగదా!

సమాధానం అది బలమైన సంస్థ అని నేను అంగీకరించను కాని కి ప్రాతినిధ్యం యిచ్చే అవకాశం లేదు

ప్రశ్న తొంభై సంవత్సరాల నుంచి, ఇరవైనాల్గు సంవత్సరాలనుంచి పనిచేస్తున్న సంస్థలకు ప్రాతినిధ్యం యివ్వలేదని మంత్రిగారు అన్నారు అయితే పనిచేయని సంస్థలకు ప్రాతినిధ్యం యిచ్చారని అనుకోవాలా?

సమాధానం పనిచేయనివారికి ప్రాతినిధ్యంలేదు వ్యవసాయకూలీల కోసం భక్తితో పనిచేసేవారినికేవలం

విశాఖపట్నం రిక్షా కార్మికుల హర్తాళ్

విశాఖపట్నం, డిసెంబరు 16

విశాఖపట్నంలోని రిక్షా కార్మికులు నిన్నటిరోజు హర్తాళ్ చేశారు సుమారు 725 సైకిల్ రిక్షాలలోఒక్కటి కూడా తిరగలేదు హర్తాళ్ పూర్తిగా జయప్రదమైంది

రిక్షాకి ఒక్కరే ప్రయాణీకుడు అనే నిబంధనను యీ పట్నంలో అమలు జరుపరాదని, సిటీబస్‌లలో సామాను యెక్కించుకోడంపై పరిమితి పెట్టాలని, లైసెన్సులేని డ్రైవర్లు రిక్షాలు తొక్కకుండా వుండుటకుగాను యీనాటికి లైసెన్సు లేకుండా వున్నవారందరికి లైసెన్సు లివ్వాలని, కొత్త సిటీ బస్సులకు, కొత్తరూట్లకు పర్మిట్లు యిచ్చేటప్పుడు, ఆ మేరకు నిరుద్యోగులయిన రిక్షా కార్మికులకు ప్రత్యామ్నాయ జీవనం చూపాలని కోరుతూ ఈ హర్తాళ్ జరిగింది

సుమారు 1500 మంది రిక్షా కార్మికులు మధ్యాహ్నం పట్టణ వీధుల్లో పైకోర్కెలకై నినాదాలిస్తూ పెద్ద పూరేగింపు జరిపారు సాయంత్రం రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ యం వి భద్రంగారు ఆ కార్మికుల సమావేశంలో ప్రసంగించారు

కరాచీ, డిసెంబరు 17

పత్రికాస్వాతంత్ర్యాన్ని అరికట్టే ఉద్దేశంతో తయారుచేసిన చట్టాలను, నిబంధనలనూ, ఆర్డినెన్సులనూ పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాకిస్తాన్ పత్రికాసంపాదకుల సమితి నేడొక తీర్మానంచేసింది పాకిస్తాన్‌లో పత్రికా స్వాతంత్ర్యం పూర్తిగా నెలకొనేలా చూడవలసిందిగా ఈ తీర్మానం అధికారులను కోరింది

ప్రముఖ పత్రిక 'పాకిస్తాన్ టైమ్స్' మేనేజింగ్ ఎడిటరయిన మజార్ అలిఖాన్ ఈ సమితి అధ్యక్షుడుగా ఎన్నికయారు

రక్షణశాఖలో అవకతవకలు: 1958 సంవత్సరం ఆడిట్ రిపోర్టు నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంక్రింద నున్న రక్షణ శాఖలోని అనేక అవకతవకలు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడ్డ 1958 సంవత్సరం ఆడిట్ రిపోర్టులో బయటపడ్డాయి అవసరం లేని సరుకును కొనడంవల్ల అనేక సందర్భాల్లో ఎంతో డబ్బు వృధా అయిందని ఆ రిపోర్టు విమర్శించింది

ఆడిట్‌రిపోర్టును కేంద్ర ఆర్థిక వ్యవహార మంత్రి శ్రీ గోపాలరెడ్డి నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు

అసలు రక్షణశాఖల అవసరాలేమిటో ప్రభుత్వం పూర్తిగా వివరమైన పాంథేరిక పరిశీలన జరపాల్సిన అవసరాన్ని ఆడిట్ రిపోర్టు నొక్కి చెప్పింది

అవసరమైనంత మేరకే కొత్త పరికరాలకు ఆర్డర్లను యివ్వడంలో పరిమితి ఏర్పరచుకోవాలని సూచించింది.

రక్షణశాఖకుదుర్చుకొన్న కాంట్రాక్టులు అనేకం అసంపూర్ణంగా వున్నాయని, నిర్మాణం పెట్టిన కలహాల్లో అనేక అవకతవకలు జరిగాయని ఫలితంగా 35 లక్షల రూపాయలు నష్టంవచ్చిందని రిపోర్టు పేర్కొంటోంది

ఇక అడ్డెలు కాంట్రాక్టులకే విషయంలో యిప్పటికీ అసంతృప్తికర విధానాలే అనుసరించ బడుతున్నాయని రిపోర్టు విమర్శించింది 1957 మార్చి 31 నాటికి వెలువడ్డ అడ్డెవిల్లులు 2 కోట్ల 90 లక్షల రూపాయలవరకు చేరుకుపోయాయి ఈ మొత్తంలో అధికభాగం రాష్ట్ర ప్రభుత్వాలనుండి, కేంద్ర మంత్రిత్వశాఖల నుండి కాంట్రాక్టులకు వుందని ఆడిట్ రిపోర్టు పేర్కొన్నది

ప్రేక్షక మహాశయులకు నవీనపద్ధతులలో అనేక అధునాతన సౌకర్యముల చేకూర్చుచూ నూతనముగా విజయవాడలో నిర్మింపబడిన సినిమాథియేటరు

శ్రీనివాస మహల్

ఆంధ్ర శాసనమండలి ఉపాధ్యక్షులైన
త్రీజి యస్ రాజుగారిఅధ్యక్షతను
ప్రఖ్యాత చలన చిత్ర నిర్మాత
డిస్ట్రిబ్యూటరు అయిన
శ్రీసుందరలాల్ నహతా గారిచే

నేడే ప్రారంభం

భారతదేశమంతటా ఉత్తమచిత్రమని ప్రశంసింపబడుతున్న

విమల్‌రాయ్ ప్రొడక్షన్సువారి
మధుమతి
దిలీప్ కుమార్ వైజయంతిమాల
(6 గంటల ఆటతో మొదలు)

విజయవాడలో 3000 మంది రిక్షాకార్మికుల ప్రదర్శనం

విజయవాడ, డిసెంబరు 17

నేటి సాయంత్రం విజయవాడలో సూడారు వేలమంది రిక్షాకార్మికులు పుర వీధులలో ఊరేగి నినాదాలతో పెద్ద ప్రదర్శనం చేశారు

సమ్మెపరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలనీ, రిక్షాఅద్దె రెండు రూపాయలకు తగ్గించాలనీ ఇద్దరు ప్రయాణీకులను ఎక్కించుకొనడానికి అనుమతించాలనీ, సూడారు వేల మందికి లైసెన్సు లివ్వాలనీ సూటికి పది రిక్షాల లైసెన్సుల రద్దు చేయాలనే సంకల్పాన్ని విరమించాలనీ నినాదాలు చేశారు

ఊరేగింపు అనంతరం అజాన్రీ పార్కులో శ్రీ కోగ్యధర్లు సత్యనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీయుతులు తమ్మిన పోతరాజు, చలసాని వెంకటరత్నం, బూరాడ సీతారామయ్యగార్లు రిక్షా కార్మిక సమస్యలపై ఉపన్యసించారు

సిటీబస్సు వర్కర్ల అండ దండలు

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడలో సమ్మెచేస్తున్న రిక్షా కార్మికులకు సానుభూతిగా సిటీబస్సు వర్కర్స్ యూనియన్ సంఘ సభ్యులంతా నల్ల బ్యాడ్జీలు ధరించాలని యూనియన్ కార్యవర్గం నిర్ణయించినఫలితంగా నేడు అందరూ నల్లబ్యాడ్జీలు పెట్టుకున్నారు తమ యూనియన్ నిధినుంచి రిక్షా కార్మికులకు 25 రూపాయల విరాళం ఇవ్వడానికి కూడా తీర్మానించారు

రిక్షాకార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించడానికి ప్రభుత్వమూ, మునిసిపాలిటీ, రిక్షా యజమానులూ పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు

భారత-ఇండోనేషియా ప్రభుత్వాల మధ్య ఒక కాపీరా ఒడంబడిక జరిగింది

నైరతి నైజీరియాలోని నిగ్రియా స్వపరిపాలిత ప్రాంతంలో ఈ సంవత్సరం మొదటి 11 నెలల్లోనూ 10 వేల ఫ్యాక్టరీలు, గనులు మూతపడాయి

ఇండియన్ బ్యాంకు ఉద్యోగులసమ్మె

మద్రాసు, డిసెంబరు 17

మద్రాసులోని ఇండియన్ బ్యాంకులలో పనిచేసే 350 మంది నేటి ఉదయం హఠాత్తుగా సమ్మె చేశారు ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు బ్యాంకు ఉద్యోగులకు జారీచేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలనేది వీరి కోర్కెలలో ఒకటి ఆంధ్రప్రాంతంలోని బ్యాంకు ఉద్యోగుల ఇటీవల ఈ సమస్యపై ఒక గంట సమ్మె చేశారు

నేరుగా ఉద్యోగులను భక్తి చేసుకొనే పద్ధతులను అవలంబిస్తున్న బ్యాంకు ఉద్యోగుల కోరుకున్నారు కాని ఇందుకు బ్యాంకు నిర్వాహకులు అంగీకరించడం లేదు అలాగే ఉద్యోగుల బోనసు తగాదాలను పరిష్కరించకుండానే బోనసు బాటాలు పంచాలని బ్యాంకువారు నిర్ణయించారు ఇందుకు ఉద్యోగుల అభ్యంతరం చెప్పుకున్నారు సుమారు పదవులకు తప్ప ఖాళీల్లో క్రింది వారిని భర్తీ చేయడంలో నిర్వాహకులు జాప్యం చేస్తున్నారు ఈ లోపాలన్నీ తొలగాలనికూడా వీరు సమ్మె చేశారు

అట్లాంటిక్ కూటమి నిర్ణయంపై మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, డిసెంబరు 16

"అట్లాంటిక్ కూటమి ప్రచ్ఛన్న యుద్ధ సాధనం తప్ప మరొకటి కాదనేందుకు దెల్లిక్ గురించిన సోవియట్ ప్రతిపాదనను ఆ కూటమి విదేశాంగమంత్రుల సమావేశం నిరాకరించడం మరొక ప్రబల నిదర్శనం" అని మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానించింది

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడంగాని, నేటి ముఖ్యసమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడంగాని ఈ కూటమివారికి ఎంత మాత్రమూ ఇష్టంలేదని కూడా దీనిని బట్టి స్పష్టపడుతున్న దన్నది

ఆకర్షణీయమైన, ఆధునిక సదుపాయములు గల
శ్రీనివాస మహల్
నేడు విజయవాడలో ప్రారంభోత్సవం జరుపుకుంటున్న శుభ సమయమున
మా శుభాకాంక్షలు
ఆంధ్రదేశంలో తొలిసారిగా ప్రేక్షకుల సౌకర్యార్థం చల్లని పరిశుభ్రమైన మంచినీరు సప్లయి చేయుటకు యీ థియేటరులో 'వాటర్‌కూలర్' అమర్చబడినది ప్రఖ్యాత వాల్టాస్ కంపెనీవారిచే తయారు చేయబడిన యీ వాటర్ కూలర్లు మరియు ఎయిర్ కండిషనర్లు మేము సప్లయి చేయగలమని తెలియజేయుటకు సంతోషించుచున్నాము
ఇట్లు
ఆంధ్రా ఇంజనీరింగ్ ఏజన్సీస్
ప్రకాశం రోడ్ - గవర్నర్‌పేట - విజయవాడ - 2

నేడే గొప్ప ప్రారంభం! విజయవాడ - శ్రీనివాస మహల్
(6 గంటల ఆటతో మొదలు)

చనిపోయిన తరువాత తిరిగి కలుసుకునే ప్రేమికుల ప్రణయగాథ!
ప్రేమకు చావు లేదు!
విమల్‌రాయ్ ప్రొడక్షన్స్
మధుమతి
(హిందీ)
Madhumati
దిలీప్ కుమార్, వైజయంతిమాల, జానీవాకర్, ప్రాణ్.
నిర్మాత, దర్శకుడు విమల్ రాయ్
సంగీతం సలీల్ చౌదరి
ఫొటోగ్రఫీ దిలీప్ గుప్త
తప్పక ప్రారంభమునుండి చూడండి!
20 నుండి రోజూ 3 ఆటలు మ॥ 3-0 సా॥ 6-15 రా॥ 9 40
ఆదివారం ఉదయం 9-15 ఆట కలదు
— నవయుగ

7 వ వారం
విశాలాంధ్ర అంతటా అపూర్వమైన

సంగీత నాట్య
ఇంటి గంటలు
దర్శకత్వం వేదాంతం రాఘవయ్య

NATRAJA PRODUCTIONS

జానీవాకర్
శ్యామ
కుంకుం
మహమూద్
Mister Qartoon MA
నట రాజా ప్రొడక్షన్స్
Mr. కార్టూన్ M. A.
నేడే చూడండి!
గుంటూరు — శ్రీలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
త్వరలో విశాఖపట్టణం—ప్రభాత్
— నవయుగ

కంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కొత్తగడ్డ రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి; విశాలాంధ్ర ఎడిటోరియల్ బోర్డు తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెస్‌లో విజయవాడ 2.